గ్రేటర్‌లో పుంజుకుంటున్న కాంగ్రెస్

- రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు
- సత్తా చాటేందుకు కసరత్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మొత్తానికి కర్నాటక రగిల్చిన విజయం ద్వారా స్ఫూర్తి పొందిన కాంగ్రెస్ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారు. పొరుగు రాష్ట్రంలో పార్టీ పూర్వవైభం రావడంతో గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ మరింత పుంజుకుంది. వచ్చే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతుండడంతో కాంగ్రెస్ అధిష్టానం సైతం వివిధ కార్యక్రమాలతో ప్రజా క్షేత్రంలోకి దూసుకెళ్తోంది. వెనుకబడిన వర్గాలకు మూడెకరాల సాగు భూమి, రైతు రుణమాఫీ, కేజీ టు పీజీ ఉచిత విద్య, డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉపాధి తదితర అంశాలను ఫోకస్ చూస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తూ వారిలో చైతన్యం నింపుతున్నారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎందుకు అప్పులు చేయాల్సివస్తుందో కూడా ప్రజలకు వివరిస్తూ సైలెంట్‌గా పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గ్రేటర్‌లో సత్తాచాటేందుకు అన్ని పావులను ఉపయోగిస్తున్నారు.

వ్యూహాలు..ప్రతివ్యూహాలు... ఎత్తుగడలతో..

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వ్యూహాలు, ప్రతివ్యూహాలు, ఎత్తుగడలతో రాజకీయ దూకుడు పెంచింది. ఈ క్రమంలో కాంగ్రెస్ క్షేత్రస్థాయి నాయకుల్లో రెట్టింపు ఉత్సాహం కనిపిస్తోంది. పార్టీ నాయకులు దూకుడుగా మాట్లాడం, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించి ఫాం హౌస్‌కే పరిమితం చేస్తామంటూ హూంకరిస్తుంచే మాటలు కాంగ్రెస్ కార్యకర్తలను మరింత ఆకర్షిస్తున్నాయి. ఇదిలావుండగా నగరంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తాచాటిన బీజేపీ ప్రస్తుతం ఆశించిన తీరులో ఆ పరిస్థితి లేకపోవడంతో, కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని మార్చడంతో ఆ పార్టీలో ఒక్కసారిగా గందరగోళం పరిస్థితి నెలకొంది. దాంతో కేసీఆర్ వ్యతిరేకించే వారందరూ కాంగ్రెస్ వైపు ఆసక్తిగా చూస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం కలిగిస్తోంది. కర్నాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ పుంజుకుందన్న అభిప్రాయం వేగంగా వ్యాపిస్తోంది.

ఈ సారి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్‌కు కోసం తీవ్ర పోటీ నెలకొంది. తమకు టికెట్ కేటాయించాలంటూ అనేక మంది దరఖాస్తు చేసుకున్నారు. అంచనాలు మించి దరఖాస్తులు రావడంతో, నగరంతోపాటు నగర శివారుల ప్రాంతాల్లో సైతం కాంగ్రెస్ సత్తాచాటాలని చూస్తోంది. ఎలాగైనా గ్రేటర్‌లో అధిక సీట్లు సాధించాలని వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా సీనియార్టీతోపాటు అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం, ఆర్థిక, అంగబలం ఉన్న నేతకు పగ్గాలు అప్పగించాలని పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్టు సమాచారం.

విజయభేరిని జయప్రదం చేద్దాం

- కాంగ్రెస్ మూఢుచింతలపల్లి మండల యూత్ అధ్యక్షుడు కటికెల వైద్యనాథ్



నవతెలంగాణ-శామీర్ పేట

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగుడా లో ఆదివారం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మహాసభకు నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని లక్ష్మాపూర్ ఉపసర్పంచ్, కాంగ్రెస్ మూఢుచింతలపల్లి మండల యూత్ అధ్యక్షుడు కటికెల వైద్యనాథ్ శనివారం ఓ ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు అతిరథమహారథులు సోనియాగాంధీ, ఖర్గే, ప్రియాంక గాంధీ, రాహులు గాంధీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు తదితర నేతలు హాజరవుతారన్నారు. ఈ విజయభేరీ లో పలు అంశాలపై డిక్లరేషన్ ప్రకటించి ఎలక్షన్ సమర శంఖారావం పూరించడానికి ఈ విజయభేరి వేదిక కానుందని చెప్పారు. ఈ బహిరంగ సభ విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులందరు స్వచ్ఛందంగా తరలివెళ్లాలని ఆయన కోరారు.

నియోజకవర్గం నుంచి లక్ష మందితో వెళ్తాం

- విజయ భేరి బహిరంగ సభను జయప్రదం చేద్దాం : సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ లో జరిగే విజయభేరి సభను విజయవంతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజక వర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్కేపురంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విజయభేరి సభకు సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఏఐసీసీ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సభకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలని చూసినా సభను విజయవంతం చేసి ప్రభుత్వం గుండెల్లో రైలు పరిగెత్తిస్తామన్నారు. సభకు ఎల్బీ స్టేడియం, పెరేడ్ గ్రౌండ్స్‌ను అడిగిన కానీ అనుమతులు ఇవ్వక ఇబ్బందులు పెట్టిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అరాచకాలను ఈ సభలో ఎండగడతామన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ వల్లనే అధికారంలోకి వచ్చారన్న విషయం మర్చిపోయి అరాచకంగా ప్రవర్తిస్తు న్నారని అన్నారు. నియోజక వర్గం నుంచి లక్ష మంది తో తరలి వెళ్తామని అన్నారు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులని నాటకాలు ఆడుతున్నారని అన్నారు, బీజేపీ, బీఆర్ఎస్ రెండు రెండు పార్టీలు ఒకటేనని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు రోడ్లమీదకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్కేపురం, సరూర్ నగర్ నుంచి 10000 మందితో ర్యాలీగా వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లెంకి ధనరాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బర్రె రాజు కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాటి రమేష్ నేత, అక్బర్, కళ్యాణ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రవణ్ కురుమ, శ్రీధర్, విప్లవ రెడ్డి, శివ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో అయిదుగురికి కారుణ్య నియామకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో అయిదుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో సర్వీసులో ఉండగానే మరణించిన అయిదుగురు ఉద్యోగుల వారసులకు వారి వారి విద్యార్హతలు బట్టి కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఈ నియామక పత్రాలను వారికి శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ జనరల్ మేనేజర్ సరస్వతి పాల్గొన్నారు.

ఎంపీ శశి థరూర్‌కు డాక్టర్ రొండా మల్లారెడ్డి స్వాగతం



నవతెలంగాణ- మేడ్చల్

అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు హజరైవుతున్న సీడబ్ల్యూసీ సభ్యులు, ఎంపీ శశి థరూర్‌ను కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకుడు డాక్టర్ రొండా మల్లారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంతోష్ రుద్రలు శంషాబాద్ ఎయిర్ పోర్టులో కలసి పూల బోకే అందజేసి శాలువా కప్పి సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్.మల్లారెడ్డి మాట్లాడుతూ ఎంపీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నేడు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నారాయణ పాఠశాలలో చవితి ఉత్సవాలు



నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులకు చదువుతో పాటు మన పండుగలు, సంస్కృతులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని బోడు ప్పల్ నారాయణ పాఠశాల ఏజీఎం బాలపరమేశ్వర్ అన్నారు. శనివారం నారాయణ పాఠశాలలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవాణి,ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ లక్ష్మీ భవానీ, ఈ కిడ్జ్ కో ఆర్డినేటర్ నూర్జహాన్, ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చర్లపల్లి డివిజన్, కాప్రా,నాగారం పరిసర ప్రాంతాల భక్త మండలిల సౌకర్యార్థం చర్లపల్లి చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

జననేతకు జేజేలు..

- 'దండెం' బాటలో నియోజకవర్గ ప్రజలు
- కష్టాలలో కార్యకర్తకు తోడునీడ
- విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్‌యుఐలో క్రియాశీలక పాత్ర
- కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ప్రజల మెప్పు
- స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు
- ఇబ్రహీంపట్నంలో దూసుకెళ్లుతున్న దండెం యువ సేన
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోరుకుంటున్న కార్యకర్తలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్ పార్టీనే ఊపిరిగా, కార్యకర్తలే శ్వాసగా తనదైన శైలిలో ప్రజా జీవితంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మంచి ముద్ర వేసుకున్నారు దండెం రాంరెడ్డి. అటు అధిష్టానం, ఇటు ప్రజాక్షేత్రంలో చురుకైన యువ నాయకుడిగా నిలిచారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రజా సేవయే పరమవదిగా ప్రజల గొంతుకై ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న



జననేత దండెం రాం రెడ్డి అని ప్రజలలో మన్ననలు పొందుతున్నారు. తన తల్లిదండ్రులైన కీ.శే. దండెం యాదమ్మ, దండెం నారాయణరెడ్డి ల పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు వైద్య పరీక్షలతో పాటు, మందులు అందిస్తున్నారు. వికలాంగులకు సైకిల్లు, వీల్ చైర్స్ అందించి సేవా మూర్తిగా ముద్ర వేసుకున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన సుమారుగా 2,00 మంది జంటలకు పెండ్లీలు చేశారు. నిరుద్యోగులకు ఆర్థిక సాయం అందజేసి చేయూతనందిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పల్లె పల్లెకు ప్రగతి పేరుతో రోడ్లు, వీధి దీపాలు,మౌలిక సదుపాయాలు ఏర్పాటులో తనదైన పాత్ర పోషిస్తూ గ్రామాలే అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగారు. పరిశుభ్రమైన గ్రామాల కోసం హైడ్రోక్లోరైడ్ తో పాటు, దోమల నివారణ చర్యలు చేపట్టి ఆరోగ్యాలను కాపాడడంలో ముందు వరుసలో నిలిచారు. ఫార్మా సిటీలో భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటూ రైతుల పక్షాన ఉద్యమ జెండాను ఎత్తుకున్నారు. అనారోగ్య సమస్యలతో నిరుపేదలు చనిపోతే కర్మకాండను నిర్వహించి ప్రజల్లో మమేకమయ్యారు. ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో నిత్యం ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం తపిస్తూ ప్రజల కోసం ప్రాణం అంటూ కాంగ్రెస్ జెండా కింద వెలుగు దీపమవుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు మున్సిపాలిటీలలో కార్యకర్తలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపితం చేస్తూన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీగా అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలబెట్టి అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు కంకణ బద్దులై సాగుతున్నారు. దండెం యువ సేనా గ్రామ,



గ్రామానా కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దండెం రామిరెడ్డిని కోరుకుంటున్నారు.



కుషాయిగూడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. అనంతరం జెకే కాలనీలో నిర్మాణం పూర్తి అయిన 150మీటర్ల సీసి రొడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు,నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్రజల చెంతకే పరిపాలన సౌలభ్యం

- కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ప్రజల చెంతకే పరిపాలన సౌలభ్యం రావడం శుభపరిణామమని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి .విజయ శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలోని కమిటీ హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ మంగతాయారుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే సంకల్పంతో గ్రేటర్ పరిధిలో డివిజన్ల వారీగా వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, వార్డు అడ్మినిస్ట్రేషన్ అధికారి ఉదయ్, వార్డు ఏ.ఈ స్వాతి, వార్డు టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ప్రభావతి, వార్డు ఎంటమాలజిస్ట్ ఉమారాణి, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి నివేదిక బ్రోచర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుండిగల్



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు "పట్టణ ప్రగతి" కార్యక్రమం దుండిగల్ చైర్ పర్సన్ సుంకరి క్రిష్ణవేణి క్రిష్ణ ఆధ్యక్షతన జెండా వందన కార్యక్రమం, అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ హాజరై, పట్టణ ప్రగతి నివేదిక బ్రోచర్స్‌ను విడుదల చేశారు. తరువాత ప్ల కార్డులతో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఆవరణలో రంగోలి కార్యక్రమంతో పాటు మున్సిపల్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ధ్రువపత్రం, శాలువా, మేమెంటోతో సత్కరించినారు, సఫాయీ అన్నా నీకు సలాం అన్నా కార్యక్రమంలో భాగంగా సానిటరీ సిబ్బంది కీపీపీటీ కిట్‌లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ తుడుము పద్మారావు, కమిషనర్ కే. సత్యనారాయణ రావు, కౌన్సిలర్ సుంకరి క్రిష్ణ, కౌన్సిలర్‌లు, మేనేజర్ సునంద, ఆర్వో శ్రీహరి రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జానాభా రెండింతలు పెరిగినా తాగునీటికి ఢోకాలేదు



- 2050 వరకు బేఫికర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

భవిష్యత్తులో హైదరాబాద్ నగర జనాభా ఎంత పెరిగినా అందుకు తగిన నీటి వసతి ఉందని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాదాపూర్‌లోని శిల్ప కళా వేదికలో శుక్రవారం జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 2050 వరకు జనాభా రెండితలు పెరిగినా అందుకు తగిన నీటి వసతి ఉన్న ఏకైక నగరం హైదరాబాద్ అని తెలిపారు. భవిష్యత్తులో తాగు నీటి ఎద్దడి రాకుండా అనేక ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికోసం ప్రస్తుతం సుంకిశాల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని తెలిపారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్‌ల నుంచి నీరు సరఫరా చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వివరించారు. త్వరలో వంద శాతం మురుగును శుద్ధి చేసే నగరంగా హైదరాబాద్ చరిత్రకెక్కనుందని పేర్కొన్నారు. ఇందులో జలమండలి అధికారులు, సిబ్బంది, కార్మికుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఔటర్ రింగు రోడ్డు తో పాటు ఓఆర్ఆర్ అవతల 5 కిలో మీటర్ల వరకు సీవరేజ్ మాస్టర్ ప్లాన్ జలమండలి తయారు చేసి ఇచ్చిందని గుర్తు చేశారు. అనంతరం జలమండలి ఎండీ దాన కిశోర్ మట్లాడుతూ ప్రస్తుతం హైదరాబాద్ మహా నగరానికి సమద్ధిగా నీళ్ల ఇస్తున్నామని, భవిష్యత్తు అవసరాలకు తగిన ప్రణాళికలు రచించామని అన్నారు. ఒకప్పుడు నగరంలో తాగునీటి కోసం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలపై ఆధారపడే వాళ్లమని, ప్రస్తుతం ఆ అవసరం లేదన్నారు. 2014లో 307 ఎంజీడీల తాగు నీరు సరఫరా చేసేదని, ప్రస్తుతం 560 ఎంజీడీల నీరు అందిస్తున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఏర్పడ్డ తర్వాత గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజు-1, కష్టా మూడు ఫేజుల ద్వారా నగరంతో పాటు ఓఆర్ఆర్ వరకు సమద్ధిగా నీళ్ల ఇవ్వగలుగుతున్నామని వివరించారు. భవిష్యత్తు తరాల కోసం సుమారు రూ.2214 కోట్లతో సుంకిశాల ప్రాజెక్టును ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. నగరంలో కొత్తగా నిర్మిస్తున్న 31 ఎస్టీపీలు త్వరలో అందుబాటులోకి వస్తాయని, ఫలితంగా రోజూ ఉత్పన్నమయ్యే మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ విప్‌లు బాల్క సుమన్, అరికెపూడి గాంధీ, ఇతర ఎంఎల్ఏలు, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, సీడీఎంఏ కమిషనర్, డైరెక్టర్ సత్యనారాయణ, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, జలమండలి ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యం



- మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేందుకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం శుభసూచికమని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం సర్కిల్, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన వార్డు కార్యాలయాన్ని ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి. మమతలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జగద్గిరి గుట్టతో పాటు పలు ప్రాంతాలు ఎలాంటి అభివృద్ధి జరగలేదని అప్పటి పాలకుల పనితీరుపై మండిపడ్డారు. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ ప్రజలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇంటికి పెద్ద దిక్కుగా వ్యవహరిస్తు న్నారన్నారు. మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపుతూ దేశంలోనే నంబర్ వన్ స్థాయికి ఎదిగిందంటే సీఎం కేసీఆర్ ఘనతనే అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ఈ డివిజన్‌లో ప్రతి ప్రాంతంలో ప్రజల సహాయ సహకారాలతో మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దు తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం ఉప కమిషనర్ ప్రశాంతి, ఏఎంసీ. సునందిని, ఏఈ తిరుపతి రెడ్డి, శానిటేషన్ జవాన్ గజేంద్ర బాబు, సీఓ.కిషోర్ కుమార్, ఎంటమాలజీ అధికారి మల్లేష్ ,టీపీఎస్ సూపర్వైజర్ సంగీత బాయి, విద్యుత్ శాఖ అధికారి సంజీవరెడ్డి, జలమండలి మేనేజర్ అంకిత్, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న మున్సిపాల్టీలు



- చామకూర మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలోని మున్సిపాలిటీలన్నీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.అనంతరం మున్సిపల్ కార్మికులను సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి,వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు,కోఅప్షన్ సభ్యులు, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రయివేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు

- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శివ కుమార్

నవతెలంగాణ-దుండిగల్



ఈ విద్య సంవత్సరం గతంలో కంటే ఎక్కువగా ఇప్పు డు అధిక ఫీజులు వసూలు చేస్తు న్నారని, విద్యాసంస్థల అధికారు లు నియంత్రించ లేకపోతు న్నారని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శివ కుమార్ తెలిపారు. అలాగే విద్యార్థుల పుస్తకాల విషయంలో ప్రైవేట్ పాఠశాల యాజమా న్య సంస్థలు అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ విద్య సంస్థలకు సంబంధించిన అధికారులు నిర్లక్షం వహిస్తూ చోద్యం చూస్తున్నారు. అని ఆరోపించారు. వెంటనే స్కూల్ ఫీజులు తగ్గించాలని, అలాగే పుస్తకాల ధరలు నియంత్రణలో వుండాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు చేరువ చేసేందుకే వార్డు కార్యాలయాలు

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-కుత్బులపూర్



పరిపాలనను ప్రజలకు మరింత చేరువయ్యేలా చేసేందుకే వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని గణేష్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన డివిజన్ వార్డు కార్యాలయాన్ని ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అధికారులతో కలిసి శు క్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదురుకుంటున్నా సమస్య లను తెలుసుకునేందుకు అధికారులు నిత్యం అందుబాటులో ఉంటారని, వినతులను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కార మయ్యే విధంగా చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మంగతాయారు, ఈఈ కృష్ణ చైతన్య, వార్డ్ ఇంచార్జ్ కృష్ణ, అధికారులు, సిబ్బంది, డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి, అనుబంధ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

పరిపాలనను పౌరులకు చేరువ చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ



హైదరాబాద్ నగరంలో పరిపాలనను మరింతగా పౌరులకు చేరువ చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంత్రి కేటీఆర్ సూచనల మేరకు హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ లో (సమతా నగర్ చిల్డ్రన్స్ పార్క్ వద్ద) జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదర్‌నగర్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని సంబంధిత అధికారులతో, సతీసమేతంగా పాల్గొని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషకర మన్నారు. నగర పౌరులకు పరిపాలన మరింత చేరువ చేసేలా వార్డు పాలన నేటి నుంచి మొదలు కానున్నది అని తెలిపారు. ఈ వార్డులో 10 మంది అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి..ప్రజా సమస్యలకు అక్కడి కక్కడే పరిష్కారం చూపనున్నారన్నారు. ఈ వార్డులో వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, వార్డు ఎంటమాలజిస్ట్, వార్డు ఇంజినీర్, వార్డు టౌన్‌ప్లానర్, వార్డు కమ్యూనిటీ ఆర్గనైజర్, వార్డు శానిటరీ జవాన్, వార్డు అర్బన్ బయోడైవర్సిటీ సూపర్‌వైజర్, వార్డు కంప్యూటర్ ఆపరేటర్, వార్డు రిసెప్షన్, జలమండలి అధికారులు, టీఎస్ ఎస్పీడీసీఎల్ అధికారులు సేవలందిస్తారని తెలిపారు. హైదర్ నగర్ డివిజన్ ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకొని మీ కాలనీ, బస్తీలలో ఉన్న సమస్యలు నేరుగా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ మున్సిపల్ కమీషనర్ సందేశ్ చంద్ శ్రీ వాస్తవ్, స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్ సుధాకర్, ఎంటమాలజి మురళి, హారికల్చర్ దాసు, వాటర్ వర్క్స్ అలీ ఖాన్, లైన్ మెన్ శర్మ, జవాన్ నర్సింగ్ రావు, రిసోర్స్ పర్సన్ ఏలెంద్ర, కంప్యూటర్ ఆపరేటర్ నీలిమ మరియు హైదర్ నగర్ డివిజన్ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుంది

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ



పట్టణ ప్రగతి" కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు అన్నారు. శుక్రవారం సూపరిడేంట్ టికే ప్రభాకర్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్ వార్డ్ కార్యాలయాన్ని ఆమె పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు పార దర్శకమైన సత్వర సేవలందించాలన్న లక్ష్యంతో జి.హెచ్.ఎం.సి పరిధిలో నేటి నుంచి వార్డ్ స్థాయి పాలన ప్రారంభమైందన్నారు. మంత్రి కేటీఆర్ ఆలోచనతో వార్డు స్థాయి పరిపాలనా వ్యవస్థను ఒకే తాటిపైకి తీసుకురావడానికి అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకునే విధంగా వార్డు కార్యాలయం ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ రావు



నవతెలంగాణ-కూకట్ పల్లి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించబడ్డ సురభి రవీందర్ రావు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రవీందర్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, సహకరించిన రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు శు భాకాంక్షలు తెలిపిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. చెన్నమనేని స్రవంతి, డివిజన్ అధ్యక్షుడు కమలాకర్, కుమార చారి, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెరా సభ్యులు శ్రీనివాస రావుకు అభినందనలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రియల్ ఎస్టేట్స్ రెగ్యులేటరి అథారిటీ (రెరా) సభ్యునిగా నియమితులై కేశబోయిన శ్రీనివాస రావును శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీకి చెందిన పంచశీల ఫౌండేషన్ చెర్మెన్ జి.వెంకటేష్ ముదిరాజ్ తోపాటు కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సారా శంకర్, కార్యవర్గ సభ్యులు దమ్మాని కుమారస్వామి, బాలరాజ్‌లు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జింకల వెంకటేష్ ముదిరాజ్ మాట్లడుతూ గతంలో జీహెచ్ఎంసీ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌గా విశేష సేవలందించి నందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధికారిగా ప్రశంసలు పొందిన శ్రీనివాసరావు పదవి విరమణ తరువాత రెరా సభ్యునిగా నియమితులు కావటం ముదిరాజ్ బిడ్డగా మేమంత గర్వపడుతున్నామని, రెరా అధికారిగా మరింత గొప్పపేరు ప్రఖ్యాతలు తీసుకురా వాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత మానస టూల్ టెక్ అదినేత వాకిటి రామ్ రెడ్డి,సామాజిక సేవకులు తెలుగు అంజనేయులు, రాజేశ్వర్, తదితరులు కలిసి శ్రీనివాసరావుకు శు భాకాంక్షలు తెలియచేశారు

గిరిజన వజ్రోత్సవాల్లో గిరిజన బంధును అమలు చేయాలి

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ



రేపు జరిగే గిరిజన వజ్రోత్సవాల్లో గిరిజన బంధును అమలు చేయాలని గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణనాయక్ డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి మండలంలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 1 లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు దళిత బంధు అమలు చేశారని.. అదేవిధంగా బీసీ కులాలకు వృత్తి కులాల కు తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల సహాయాన్ని ప్రకటిస్తున్నట్టే గిరిజనులకు కేసీఆర్ గిరిజన బంధును అమలు చేస్తానని ప్రకటించారన్నారు. కానీ ఇచ్చిన హామీని ఇంకా నిలబెట్టుకోలేదని రేపు జరగబోయే గిరిజన వజ్రోత్స వాల సందర్భంగా గిరిజన బంధును అమలు చేయాలని వారు కోరారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే గిరిజనులందరూ ఏకతాటిపై వచ్చి ఉద్యమం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివకుమార్, మండల నాయకులు శంకర్ నాయక్, మంగ్య ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులుగా అనిల్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులుగా అనిల్ యాదవ్ పదవి బాధ్యతల స్వీకరణ సభ గాంధీ భవన్‌లో శుక్రవారం అట్టహాసంగా జరిగింది. భారీగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ లో పని చేసిన అనిల్ కుమార్ యాదవ్‌కు సికింద్రాబాద్ జిల్లాలో మంచి పట్టు ఉన్న వ్యక్తికి సరైన స్థానం కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు. యువజన కాంగ్రెస్ లో తనదైన శైలి లో కష్టపడ్డారన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీ స్థానాలు గెలిస్తే యావత్తు రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం లో వస్తుందన్నారు. అనిల్ కుమార్ యాదవ్‌కి అభినందనలు తెలిపారు. అనిల్ యాదవ్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఎన్ఎస్ యూఐలో పనిచేశానని, అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఎం ఎస్ఆర్ తన నాన్న అంజనీ కుమార్‌ను నగర అధ్యక్షుడి ని చేశారన్నారు. మనకు అండగా రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఉన్నారని.. హైదరాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురెస్తామని తెలిపారు.

బార్ అసోసియేషన్‌కు సేఫ్టీ లాకర్స్ అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డీకొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవరెడ్డి అధ్వర్యంలో శుక్రవారం సినియర్ న్యాయవాది శ్రీ ఆకుల మహేష్ కుమార్ రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్‌కు న్యాయవాదులు ఉపయోగించే "సేఫ్టీ లాకర్స్"ను అందజేశారు. ఈ సందర్భంగా పట్లోళ్ల మాధవరెడ్డి మాట్లాడుతూ.. సేఫ్టీ లేకర్స్‌ను ఆకుల మహేష్‌కుమార్ అందజేయడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ మెంబర్స్ అనంతసేనారెడ్డి, జి.రామారావు, బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సి.రామచందర్, కోశాధికారి ఎం.రామకృష్ణ, గ్రంథాలయం కార్యదర్శి వై.రామకృష్ణ, క్రీడా కార్యదర్శి పి.సందీప్ గౌడ్, మహిళా ప్రతినిధి డి.జ్యోతి, కార్యవర్గ సభ్యులు ,న్యాయవాదలు పాల్గొన్నారు

రూ.20వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కాప్రా



ఉద్యమ నాయకురాలు, మాజీ వార్డు మెంబర్ లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి సహకారం మేరకు మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ ద్వారా వారి స్వగ్రామం వాసలమర్రికి వెళ్లి చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కంటెస్టర్ కార్పొరేటర్, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, షేర్ మానెమ్మ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికులు, డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, డీఈ మహేష్, ఏఈ మధురిమా, జలమండలి జీఎం సునీల్‌కుమార్, అమినుద్దిన్, పిట్ల శ్రీనివాస్, సతిష్ కుమార్, గుండా నిరంజన్, భాగ్యనంద్ రావు, ఆదినారాయణ, సంతోష్ నాయుడు, పిట్ల నాగరాజు, బుద్ధి నర్సింగ్ రావు, నవాబ్, సంతోష్ గుప్త, సుఖ్ దేవ్, రామకృష్ణపాల్గొన్నారు.

కంటోన్మెంట్‌పై రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ

నవతెలంగాణ-కంటోన్మెంట్



మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ ప్రాంతంలో బీఆర్ఎస్‌ను బలోపేతం చేయడంలో మర్రి రాజశేఖర్ రెడ్డి దూసుకుపోతున్నారు. ముఖ్యంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో నాయకులను ఏకతాటిపై తీసుకొచ్చి పార్టీని బలోపేతం చేస్తున్నారు. అహర్నిశలు పని చేస్తూ రానున్న రోజుల్లో కంటోన్మెంట్‌తో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో మళ్ళీ బీఆర్ఎస్ జెండా రెపరెపలాడేందుగాను చేస్తున్న కృషిని అందరూ అభినందించక తప్పడం లేదు. విద్యాసంస్థల అధినేతగా ఉన్న రాజశేఖర్ రెడ్డి 2019లో రాజకీయాల్లోకి వచ్చి బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి పాల య్యారు. అయినప్పటికీ ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పిలుపుల మేరకు మల్కాజిగిరి పార్లమె ంట్ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు తన వంతు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అకాల మృతితో కంటోన్మెంట్ నియోజకవర్గంలో అన్నీ తానే కార్యకర్తలకు ధైర్యం చెబుతూ వస్తున్నారు. అదనంగా కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిని కూడా చేయడంతో రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి, పార్టీని బలోపేతం చేసేందుకు పని చేస్తున్నారు. ప్రతిరోజూ కార్యకర్తల్లో ఏదో ఒక విషయంపై సమావేశం నిర్వహించి బస్తీల్లో తిరుగు తూ ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తూ సమస్యల పరిష్కా రం కోసం వెనివెంటనే సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తూ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు అధికారులకు ముచ్చమటలు పట్టించి పనులు చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. కార్యకర్తల్లో కూడా జోష్ నింపుతున్నారు. ఎక్కడ సమస్య కనిపిస్తే అక్కడ సమస్య పరిష్కారమయ్యేలా చూస్తున్నారు

అరుంధతి సేవలు అద్భుతం



మర్రి రాజశేఖర్ రెడ్డి తాను నెలకొల్పిన అరుంధతి హాస్పిటల్ నెలకొల్పి అన్ని రకాల వైద్య సదుపాయాలను ఉచితంగా అందిస్తున్నారు. హాస్పిటల్‌లో నిష్ణాతులైన వైద్య బృందం నేతృత్వంలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు దాదాపు 2వేల ఒక వంద పైచిలుకు శస్త్ర చికిత్సలను మంత్రి కేటీఆర్ "గిఫ్ట్ ఎ స్మైల్" నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉచితంగా అందించారు. మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఉచిత ఈసీజీ 2 ఎకో, క్యాత్ ల్యాబ్ పరీక్షలు, ఎంఆర్ఐ స్కానింగ్, సీటీ స్కాన్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎక్స్ రే, ఎండోస్కోపీ, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వైద్య సహాయం అందిస్తున్నారు. దృష్టి లోపాలను గుర్తించి ఉచిత శస్త్ర చికిత్స, కండ్ల అద్దాలు ఉచితంగా అందిస్తున్నారు. గైనకాలజీ విభాగంలో మాత శిశు సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జనరల్ మెడిసిన్ విభాగంలో వెంటిలేటర్ తో కూడిన ఎంఐసీయూ సదుపాయం కలిగి ఉంది, ప్రత్యేక న్యూరాలజీ విభాంగం, డయాబెటలజీ, పల్మనాలజీ, డెర్మటాలజీలో భాగంగా కాస్మటాలజీ, హైర్ఫాల్ ట్రీట్మెంట్‌తో ఇస్తునాష్తురు. గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం, ఎన్ఐసీయూ, పీఐసీయూ సేవలు, డెంటల్ విభాగంలో రూట్ కెనాల్ ట్రీట్మెంట్, టూత్ ఎక్స్ట్రాక్షన్ చికిత్సలు, జనరల్ సర్జరీ అండ్ ల్యాప్రో స్కోప్ విభాగం నెలకొల్పారు. అర్థోపెడిక్స్ అండ్ ఆర్థోస్కోపీ విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసి జాయింట్ రీప్లేస్మెంట్, ట్రామా కేర్ తదితర అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నారు. యూరాలజీ విభాగం, నెఫ్రాలజీ అండ్ డయాలసిస్ , స్పీచ్ థెరపీ, ఆడియోమెట్రీ, రేడియాలజీ విభాగం మ్యామో, అల్ట్రా సౌండ్, ప్యాతాలజీ, బ్లడ్ బ్యాంక్, మైక్రోబయాలజీ, వైరాలజీ విభాగం, సైకియాట్రీ విభాగం, ఉచిత అంబులెన్స్ సేవలు, 24/7 ఎమర్జెన్సీ వైద్య సేవలు, అనేస్తీస్యాలజీ , కార్డియో తోరాసిక్ సర్జన్, కార్డియాలజీ విభాగంలో ఈ సీజీ, ట్రెడ్మిల్ చికిత్సలు అందిస్తున్నారు.

యువత రాజకీయాల్లోనూ ముందుండాలి



నవతెలంగాణ-కంటోన్మెంట్

యువత సామాజిక సేవ చేయడంతోపాటు రాజకీయాల్లోనూ ముందుండాలని టీఎస్ఎండీసీ చైర్మన్ మన్నె క్రిశాంక్ యువతను కోరారు. ఐదో వార్డు లక్కీ కేఫ్‌లో యువత కోసం 7వ "కేఫ్ పాలిటిక్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో యువత పాత్ర ప్రాధాన్యతపై అంశంపై చర్చించారు. భారీ సంఖ్యలో యువత పాల్గొని పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాలు, సామాజిక సేవల్లోనూ ముందంజలో ఉండాలని కోరారు. నేటి రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో ప్రాధానమైనదని పేర్కొన్నారు. యువతకు ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్రిశాంక్ 'కేఫ్ పాలిటిక్స్' పేరుతో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. కంటోన్మెంట్ యువకుల్లో మార్పు తేవటం కోసమేనని ఆయన ఈ సందర్భంగా యువతకు చెప్పారు. ఈ కేఫ్ పాటిక్స్ కార్యక్రమంలో యువత వారి సమస్యలు నుంచి పార్టీ రాజకీయాలు గురించి చర్చించుకోవడం ఈ కార్యక్రమం అన్నారు. యువకులు వారి ఆలోచనలను వ్యక్తపరచడానికి వేదికగా మారుతున్నట్టు తాను భావిస్తున్నాను అని తెలిపారు. కేఫ్ పాలిటిక్స్ కార్యక్రమంలో యువత స్థానిక సమస్యలు, రాజకీయాలు గురించి చర్చించేందుకు ముందుకు వస్తున్నారనీ, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాల్లో యువత పాత్ర ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కలుగుతుంది" అని క్రిశాంక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, వీరూ, బంటీ, సోనా, వినీత్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం పరిశీలన

నవతెలంగాణ-నాచారం



నాచారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలాన్ని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్.శంకర్, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి పరిశీలించారు. నాచారం గ్రామానికి చెందిన 150 గజాల స్థలంలో ఆనాడు మరుగుదొడ్లు ఉండేవనీ, 2005లో కాప్రా మున్సిపల్ చైర్మన్ జి.రామచంద్ర గౌడ్ సదరు స్థలాన్ని మహిళా మండలి అంగన్వాడీ కేంద్రానికి కేటాయించి బేస్మెంట్ వేసి పిల్లర్లు నిర్మాణం చేశారు. స్థలం పక్కనే ఉన్న ఓ వ్యక్తి ఆ స్థలం మాది అంటూ 30 ఏండ్ల క్రితం కోర్టుకు వెళ్లి స్టే తీసుకున్నట్టు సమాచారం. ఆనాటి నుంచి ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు జరుగలేదు. పూర్వాపరాలను పరిశీలించి ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆదేశాలనుసారం నాచారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం ఏర్పాటుకు స్థలం కేటాయిస్తే కింద సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం పైన మహిళా అవసరాల కోసం వినియోగించుకునే విధంగా ఉపయోగపడుతుందని అధికారులు, ఎమ్మెల్యే, కార్పోరేటర్‌ను కోరారు. సీనియర్ సిటిజన్ ఫిర్యాదు మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, కార్పొరేటర్ స్థలాన్ని పరిశీలించి పూర్తి సమాచారాన్ని సేకరించి సీనియర్ సిటిజన్ భవనం నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీధర్ ప్రసాద్, డిప్యూటీ ఇంజినీర్ రూప, ఏఈ లింగారావు, సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు ప్రేమ్ కుమార్, సాయిబాబా, శ్రీశైలం, జగన్నాథం, నాగేశ్వరరావు, రామకృష్ణ, యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, కట్ట బుచ్చి గౌడ్, విఠల్ యాదవ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం అవకాశమిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా



నవతెలంగాణ-నాచారం

స్వరాష్ట్ర సాధన కోసం సర్వం త్యాగం చేసి సాధించుకున్న రాష్ట్రంలో ఎమ్మెల్యేగా అడిగే హక్కు అవకాశం కల్పించే బాధ్యత అధిష్టానంపై ఉందని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నందికొండ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాచారం హెచ్ఎంటీ నగర్‌లోని తన నివాసంలో తన జన్మదినాన్ని అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి అలయ ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీ నరసింహ చార్యులు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మీర్‌పేట మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, తెలంగాణ ఉద్యమకారులు నల్ల రాధాకృష్ణ, కనుకుంట్ల విజయ్‌కుమార్, ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. చిన్ననాటి మిత్ర బృందంతో కలిసి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి ఆశీస్సులు స్వీకరించారు. సామాజిక సేవ కార్యక్రమాలు, రాజకీయ రంగంలో అలుపెరగని సేవకుడిగా 30 ఏండ్లుగా ఎనలేని కృషి చేసినట్టు నందికొండ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అన్ని అర్హతలు గల వ్యక్తిగా ఉప్పల్ నియోజకవర్గం నుంచి భవిష్యత్తులో పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే పోటీ చేసే అవకాశం కల్పిస్తే గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

సన్ సీడ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని బోగారం సర్పంచ్ సుంకరి కవిత అన్నారు. శుక్రవారం కీసర మండలం బోగారం గ్రామంలో సన్ సీడ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుంకరి కవిత మాట్లాడుతూ ఈ హాస్పిటల్ పేద ప్రజల కోసం 30 శాతం డిస్కౌంట్ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స కోసం పేద ప్రజలు ఖర్చు పెట్టలేని స్థితిలో పేద ప్రజలకు సన్ సీడ్ హాస్పిటల్ అండగా ఉంటుందనీ, సేవలు ఎంతో ప్రాముఖ్యత కలిగిన విషయమన్నారు. వారి సేవలను బోగారం ప్రజలు తప్పనిసరిగా ఉపయోగించుకుంటామని తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో 350 మంది వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యకమంలో ఉప సర్పంచ్ రామిశెట్టి జానకిరామ్, ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకటరెడ్డి, హెల్త్ క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ భాను, మెడికల్ సుప్రీండెంట్, హాస్పిటల్ సిబ్బంది, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సజ్జలకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. నేరేడ్ మెట్ కు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తడక జగదీశ్వర్ గుప్తా సజ్జల రామకృష్ణారెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డికి ఫోటోను బహుకరించారు.

నవతెలంగాణ 4
ఎల్బీనగర్
శనివారం 17 జూన్ 2023

కొంగర కృష్ణవేణికి బెస్ట్ వర్కర్‌గా గుర్తింపు



నవతెలంగాణ- వనస్థలిపురం

జీహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికురాలు కొంగర కృష్ణవేణిని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి బెస్ట్ వర్కర్‌గా గుర్తించారు. సాహెబ్ నగర్ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో శుక్రవారం కృష్ణవేణిని కార్పొరేటర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టే సఫాయి అన్న, సఫాయి అమ్మలకు సన్మానం చేసి గౌరవించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ రామ్ చందర్, డివిజన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, యువ నాయకులు శశి, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనం వృథా'



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ నేతలు ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారని జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, ఆత్మగౌరవం కోసం ఏర్పడ్డ తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందని, దీనికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడతారన్నారు. గ్రామాల్లో రూ.24లక్షల నిధులతో చేపట్టిన రైతు వేదికలు నిరుపయోగంగా ఉన్నాయని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌తో పేదల భూములను లాక్కోని రియల్ ఎస్టేట్ మాఫియా అప్పనంగా అప్పచెప్పుతుందని దుయ్యబట్టారు. ప్రాజెక్టుల పేరుతో రూ.కోట్ల అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన 1,200 మంది విద్యార్థుల కుటుంబానికి ఎలాంటి సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటి..ఎందుకు ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారని ప్రశ్నించారు.

తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- హోం మంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని పలు వార్డు కార్యాలయాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు స్థానిక నాయకులు, అధికారులు హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. హైదరాబాద్ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారని కొనియాడారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర శతాబ్ద ఉత్సాహంలో భాగంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి.. వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్, డీసీ జయంత్, పీర్‌సింగ్ ఈఈ, ఏఈలు, జాతీయ వ్యవసాయ మార్కెట్ తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్, కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ విద్యుత్ శానిటరీ పారిశుద్ధ్య సిబ్బంది, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా వార్డు కార్యాలయాలు పనిచేస్తాయని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లో వార్డు కార్యాలయాన్ని శుక్రవారం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తలతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ మంత్రి మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన సత్వర సేవలందించాలనే ఉద్దేశంతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించే దిశగా చేపట్టిన వార్డుస్థాయి పాలనతో ప్రజలకు మరింత చేరువగా సేవలు అందుతాయని చెప్పారు. బస్తీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వార్డు స్థాయి పాలన సాగుతుందన్నారు. అధికారుల వికేంద్రీకరణలో భాగంగా పౌరుల వద్దకే పరిపాలనను తీసుకురావడం చాలా గొప్ప నిర్ణయమన్నారు. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, కార్పొరేటర్ రాధా వీరేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, తహసీల్దార్ జయశ్రీ, డీసీ కృష్ణయ్య, నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, నియోజకవర్గం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, లింగ స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, సాజిద్, దుబ్బాక శేఖర్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, జగన్, శ్రీరాములు , దేవేందర్, స్వప్న రెడ్డి, అన్నపూర్ణ, బుజ్జి భాయ్ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి తోడ్పడాలి



- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

నవతెలంగాణ-వనస్థలిపురం

ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో శుక్రవారం జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు అధికారులు జవాబుదారీగా పని చేయాలని అన్నారు. సమస్యలతో వచ్చే పేదలకు ముందు అవకాశమిచ్చి వారి సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామిరెడ్డి, ఏఈ ప్రజ్ఞా, రాజు గౌడ్, గంగుల కృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, వీరస్వామి, నూతి శ్రీనివాస్, వార్డు కార్యాలయం అధికారి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రామ్ వాటర్ డ్రైవ్ పైప్‌లైన్ పనుల పరిశీలన



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జక్కిడి రామస్వామి నగర్ నుంచి నిర్మించనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వాటిని శుక్రవారం ఆ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వర్షపు నీరు సులువుగా పోయేందుకు ఈ పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ మార్కెట్‌ను వార్డు కార్యాలయంగా మార్చాం

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హాయత్ నగర్

2019లో ప్రారంభించిన మోడల్ మార్కెట్‌కు ఎవరూ రాకపోవడంతో దీనిని వార్డు కార్యాలయంగా మార్చామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశ్యంతో మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలోని మోడల్ మార్కెట్ ను వార్డు కార్యాలయంగా మార్చి దానిని శుక్రవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్డు కార్యాలయాలు అని తెలిపారు. ఈ వార్డు ఆఫీసులో దాదాపు 11 విభాగాలకు సంబంధించిన అధికారులు ఉంటారని తెలిపారు. ప్రతి చిన్న సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఆఫీసుకు పోయి సమస్యలు చెప్పడానికి అందరికీ వీలు కాదు.. అందుకే ఈ వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో ప్రతి డిపార్ట్ మెంట్‌కు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే మోడల్ మార్కెట్ కోసం జీహెచ్ఎంసీకి చెల్లించిన నగదు తిరిగి ఇస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్, ఎల్బీనగర్ సర్కిల్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్లు బలరాం రాజు, వినోద్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, రాజిరెడ్డి, సీనియర్ నాయకులు మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, చీర శ్రీనివాస్, జక్కిడి రఘువీర్ రెడ్డి, పలు డివిజన్ల సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే వార్డు కార్యాలయాలు

- ఎమ్మెల్సీ యెగ్గే మల్లేష్



నవతెలంగాణ -నాగోల్

పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న వార్డు కార్యాలయాలు ఆయా డివిజన్లలో నెలకొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్సీ యెగ్గే మల్లేష్ అన్నారు. నాగోలు డివిజన్లో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని శుక్రవారం కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యాలయం ఇంచార్జి సుధాకర్, జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ సుస్మిత, జలమండలి జనరల్ మేనేజర్ వినోద్ కుమార్, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఐఎస్ సదన్ డివిజన్ సుబ్రహ్మణ్యం కాలనీలో శుక్రవారం వార్డు ఆఫీస్‌ను కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా స్పోకెన్ వీరేందర్ యాదవ్, ఏఎంసీ మొహమ్మద్ వాసిఫుద్దీన్, వాటర్ డిపార్ట్మెంట్ ఏఈ, మినాజ్, టౌన్ ప్లానింగ్ దేవే ందర్, సీవో యాదయ్య, విద్యుత్ డిపార్ట్మెంట్ హరిచంద్ర, జవాన్ కృష్ణ, హార్టికల్చర్ సుష్మ, ఎటమాలజీ నరేందర్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతితో ప్రజలకు ఎంతో మేలు

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

పట్టణ ప్రగతి కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. తర్వాత మున్సిపల్ మైదానంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్, మున్సిపల్, మెప్మా సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేశారు. తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడారు.

జల్‌పల్లిలో..

జల్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పట్టణ ప్రగతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయ నందు మానవహారం, జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చైర్మన్ అబ్దుల్లా సాది, మున్సిపల్ కమిషనర్ వసంత, వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, కౌన్సిలర్లు, కో -ఆప్షన్ మెంబర్స్, శానిస్టేషన్, ఆఫీసు సిబ్బంది, మెప్మా సిబ్బందిని ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చల్లా నర్సింహారెడ్డికి పితృ వియోగం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి తండ్రి పాపిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి జిల్లెలగూడలో తన నివాసంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి అక్కడికి చేరుకొని మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీలపై విస్తృత ప్రచారం



నవతెలంగాణ - ఎల్బీనగర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో జులై 2న నిర్వహించబోయే రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలపై ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, చంపాపెట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డిలతో పాటు ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు కాలేజీలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రాం గురించి వివరించి ఎన్ రోల్ మెంట్ చేయించారు. తెలంగాణ యువత మేధోశక్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే విధంగా క్విజ్ పోటీ ఉంటుందని తెలిపారు. ఈ పోటీలో 16 నుంచి 35 ఏండ్ల వయసు గల వారు పాల్గొనవచ్చుని అన్నారు. జులై 1 లోపు యువత రిజిస్ట్రేషన్ వెబ్ లింకుతో కూడిన ఎస్ఎంఎస్ ను పొందడానికి 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. రెఫరల్ కోడ్ గా 27100 ని ఉపయోగించాలని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి లాప్టాప్, స్మార్ట్ ఫోన్, టాబ్లెట్‌లు మూడు మొదటి బహుమతులుగా అందజేస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఇంకా మరెన్నో ప్రోత్సహక బహుమతులను అందజేస్తున్నట్లు చెప్పారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి కోసం 8142903456, 8142803456 నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రణధీర్ రెడ్డి, సూర్య ప్రసాద్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించడమే లక్ష్యం

కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



నవతెలంగాణ- ఉప్పల్

ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా చిల్కానగర్ డివిజన్ సుపరిపాలన విభాగం వార్డు కార్యాలయాన్ని శుక్రవారం జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్, ప్రాజెక్టు ఆఫీసర్ రమాదేవి లతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదరాబాదులో 150 డివిజన్‌లో వార్డు పరిపాలన కార్యాలయాలను మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్, బజాజ్ జగన్, ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, గూడూరు రమేష్, పండ్ల కిషన్ గౌడ్, యాదగిరి, రామానుజం, అశోక్ చారి, నారాయణ రెడ్డి, ముద్దం శ్రీనివాస్, బింగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మీర్‌పేట్ సుందరీకరణలో కార్మికుల సేవలు అమోఘం

- మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్

నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుందరీకరణలో మున్సిపల్ కార్మికుల సేవలు అమోఘం అని మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమం సందర్భంగా శుక్రవారం కార్పొరేషన్‌లో కార్పొరేటర్లు,





అధికారులు మున్సిపల్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్.. విధి నిర్వహణలో కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషిచేసిన ఉత్తమ సిబ్బందిని ఎంపిక చేసి సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ నాగేశ్వర్, మేనేజర్ వెంకట్ రెడ్డి, ఎస్ఈ, డీఈ, ఆర్ఐ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



- మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గురుకుల్ మైదానంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని నారాయణ గార్డెన్‌లో ఉత్తమ కౌన్సిలర్లకు ఘన సన్మానం చేసి, వారికి ప్రశంస పత్రాలను అందజేసి మంత్రి మాట్లాడారు. సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లీ పావని జంగయ్య యాదవ్, కమిషనర్ వేమన రెడ్డి, ఘట్కేసర్ సీఐ మహేంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు కుమ్మగొని రమాదేవి, మహిపాల్ గౌడ్, బొక్క సంగీత రెడ్డి, బండారు అంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ, సత్యారి నాగజ్యోతినర్సింగ్ రావు, చిలుగురి హేమలత గోపాల్ రెడ్డి, బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కడుపొల్లా మల్లేష్, మేకల పద్మారావు, జహంగీర్, బత్తుల నరేష్ కుతాది రవీందర్, మేనేజర్ అంజి రెడ్డి, మున్సిపల్ బిల్ కలెక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు, ఆర్పీలు, గురుకుల వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, యువ నాయకులు, అధికారులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణ

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణ.. దేశానికే రోల్ మోడల్‌గా మారిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశంతో చంపాపేట డివిజన్ పరిధిలోని గాంధీ బొమ్మ సమీపంలో నెలకొల్పిన వార్డు కార్యాలయ ప్రారంభోత్సవంలో శుక్రవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వార్డు ఆఫీసు నందు దాదాపు 11 విభాగాలకు సంబంధించిన అధికారులు ఉంటారని వివరించారు. ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పట్టణ ప్రగతి కార్యక్రమం చేపట్టిందన్నారు. పచ్చదనం, పారిశుధ్యం, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత తదితర వాటిపై ప్రజలను చైతన్యవరంన్తున్నట్లు వివరించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. వార్డుల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి తాగునీరు, తదితర సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు పరిపాలన అధికారి ఇంచార్జి టి. శ్రీనివాస్, సురేష్, సరిత, మధుసూదన్ రెడ్డి, పెంటయ్య, నరసింహ, నర్సింగ్ రావు, బోడ ఆనంద్, షేక్ నయీమ్, రమేష్ రెడ్డి, రజిత, మేనేజర్ రమ్య, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్లు సురేందర్ రెడ్డి, మారుతీ దివాకర్, ఎల్బీనగర్ సర్కిల్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్లు బలరాం రాజు, వినోద్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బంధును వెంటనే అమలు చేయాలి




- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్

నవతెలంగాణ-హయత్ నగర్

గిరిజనులకు వెంటనే గిరిజన బంధును అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్ కోరారు. తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్బీనగర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. రఘులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు 'దళిత బంధు' ఇస్తున్నట్లుగా గిరిజనులకు కూడా 'గిరిజన బంధు' ఇస్తానని గత ఫిబ్రవరి 15న బంజారా భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఎటువంటి కార్యాచరణ ప్రారంభించలేదని మండిపడ్డారు. గిరిజనులకు రూ.10 లక్షలు గిరిజన బంధు ఇస్తానని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో వెనుకబాటుకు గురవుతున్న గిరిజనులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించేందుకు తక్షణమే 'గిరిజన బంధు' పథకాన్ని ఈ నెల 17న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగే గిరిజన ఉత్సవంలో అమలు పరుస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను నిలదీస్తూ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఆర్. శేఖర్ నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామావత్ పాండునాయక్, గోపి నాయక్, బాలు నాయక్, గాంధీ నాయక్, శేఖర్, బుద్దా సత్యానారాయణ, రమేష్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఎవరెస్ట్' విజయోత్సవ వేడుకలు



నవతెలంగాణ- చైతన్యపురి

దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎస్-ఎస్‌సీ శిక్షణా కేంద్రం ఎవరెస్ట్ కోచింగ్ పాయింట్ విజయోత్సవ వేడుకలను కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ లు ఎస్ఎస్‌సీ -సిజిఎల్ 2020 -21 -22 సంవత్సరాలలో పలు డిపార్ట్మెంట్‌లలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్, ప్రివెంటివ్ ఆఫీసర్, ఎగ్జామినర్, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లాంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన దాదాపు 260 మంది అభ్యర్థులను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. తమ సంస్థ సింగిల్ బ్రాంచ్ నుండి ఎస్ఎస్సీ సిజిఎల్ 2022 లో 176 మంది ఉద్యోగం సాధించి చరిత్రను సృష్టించారని తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ పరీక్షలో సదరన్ రీజియన్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి) నుంచి ఉద్యోగం సాధి ంచే మొత్తం అభ్యర్థులలో తమ విద్యార్థులు 10 శాతం పైగా ఉన్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, జైన్, కడియాల ప్రభాకర్ రావు, కృష్ణమోహన్, వాసు, ఫ్యాకల్టీ సభ్యులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ం పాల్గొన్నారు.

ఘనంగా మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆమె అభిమాని చంద్రకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్, రాంబాబు, కాశీనాథ్, వెంకటేష్, నాగు, యాది ముదిరాజ్, అశోక్ సింగ్, శీను, హరి, అంజయ్య, కృష్ణ, పద్మనాయి, శంకర్ నాయక్, సరస్వతి, మూర్తి, రాజు పాల్గొన్నారు.

వనస్థలిపురం/సంతోష్ నగర్ :

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలను వారి నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, హస్తినాపురం కార్పొరేటర్ భానోత్ సుజాతా నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యంగి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం చేసి.. వారికి ఉచితంగా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కత్తుల రాంబాబు, కొప్పుల వెంకట్ రెడ్డి, చంద్రకాంత్ గౌడ్, టింకు, నాగరాజు, అశోక్ సింగ్, యాది ముదిరాజ్, బింగి రాంబాబు కాశీనాథ్, అలెక్స్, సరస్వతి, శేఖర్, ప్రశాంత్, స్వామి, హరి ప్రసాద్, సుధీర్, శాంతి రెడ్డి, విజయ రంగ, రాజేందర్ రెడ్డి, ఉమాకాంత్, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు పరిశ్రమ-నాయకత్వ నైపుణ్యాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నోయిడా, ముంబై క్యాంపస్‌లతో ఆరేండ్ల క్రితం ఏర్పాటైన సీఐఐ స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్, సీఐఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాజిస్టిక్స్ (సీఐఐ-ఐఎల్), అమిటీ యూనివర్సిటీల మధ్య ప్రత్యేక పరిశ్రమ-అకడమిక్ సహకారం అత్యాధునిక, భవిష్యత్ విద్యను అందిస్తోంది. లాజిస్టిక్స్, సప్లై చైన్ మేనేజ్మెంట్ రంగంలో.. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని కోల్ కతాలో మూడో క్యాంపస్‌ను ప్రారంభించింది. సీఐఐ స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్ ఎంబీఏ ప్రోగ్రామ్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్ అనేది దేశం మొట్టమొదటి పరిశ్రమ-ఆధారిత, యాజమాన్యం, గ్రహించిన ఎంబీఏ కోర్సు, ఇక్కడ విద్య, శిక్షణలో గణనీయమైన భాగం పరిశ్రమ నిపుణులను కలిగి ఉంటుంది. ఇంటరాక్టివ్ సెషన్లకు నాయకత్వం వహిస్తుంది. పరిశ్రమలో ఇంటర్న్‌షిప్లను సులభతరం చేస్తుంది. సీఐఐ స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్ ప్రారంభమైనప్పటి నుంచి దాని అన్ని క్యాంపస్‌లలో ప్రతి గ్రాడ్యుయేట్ బ్యాచ్‌కు 100శాతం ప్లేస్మెంట్ రేటును స్థిరంగా సాధించింది. ఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి టీఎస్-ఐపాస్ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్) చట్టం, టీ-ఐడియా (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ అడ్వాన్స్‌మెంట్) వంటి అనేక కార్యక్రమాలు చేపట్టింది.



చేనేతకు చేయూతనివ్వాలి : నటి ప్రియాంక చౌదరి

- సికింద్రాబాద్‌లో వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శన షురూ !

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని టాలీవుడ్ నటి ప్రియాంక చౌదరి అన్నారు. సికింద్రాబాద్ జవహర్‌నగర్ కాలనీలోని సింధీ కాలనీ రోడ్డులో గల ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం హాల్‌లో ఏర్పాటైన కతి వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శనను ప్రియాంక చౌదరి శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో కొలువు దీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను తిలకిస్తూ, వాటి తయారీ గురించి ఆమె తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై నేటికీ ఆదరణ తగ్గలేదనీ, నేటితరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. డిజైనర్లు సైతం దేశంలో చేనేత కారులు నేస్తున్న ఈ హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను సృజనాత్మకంగా డిజైన్ చేస్తున్నారని ఆమె అన్నారు. కాగా ఈ హ్యాండ్ లూమ్ ఉత్పత్తుల తయారీకి చేనేత కారులు శ్రమ ఎంతో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేతను ఆదరించాలనీ, అప్పుడే చేనేతకారుల కష్టానికి తగ్గ ఫలితం పరోక్షంగా ఇవ్వగలమన్నారు. నిర్వాహకులు యలమంచిలి శ్రీలత మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగుతున్న ఈ ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్, హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

ఇండియాలో 50వేల ప్లస్ మైలురాయిని చేరుకున్న బీఎన్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెటింగ్ సంస్థ బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ భారత్‌లో 50వేల మంది సభ్యులను అధిగమించడం గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా టైర్ 3, 4 నగరాల్లో చిన్న వ్యాపారాలను శక్తివంతం చేయడానికి బీఎన్ఐ చొరవతో ఈ మైలురాయి వస్తుంది. ఈ విజయాలను స్మరించుకోవడానికి బీఎన్ఐ వ్యవస్థాపకుడు, చీఫ్ విజన్ ఆఫీసర్ డాక్టర్ ఇవాన్ మిస్నర్ భారతదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'బీఎన్ఐ ఎలా మారిందో నేను నిజంగా వినమ్రంగా ఉన్నాను. వ్యాపార ప్రపంచం, వ్యక్తిగత జీవితాలపై దీని ప్రభావం కొనసాగుతూనే ఉంది. గివర్స్ గెయిన్ ఫిలాసఫీ ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నప్పుడు నేను చాలా గర్వపడుతున్నాను' అని తెలిపారు.

ఘనంగా పట్టణ దినోత్సవ సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మున్సిపల్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా కాప్రా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను జీహెచ్ఎంసీ అధికారులు కార్పొరేటర్లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాదరావు, కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిలాల్, కార్పొరేటర్లు స్వర్ణ



రాజు, సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, గుండరపు శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, డప్పు గిరిబాబు, గిల్బర్ట్, కుమారస్వామి, సారా అనిల్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి పరిధిలోని బృందావన్ గార్డెన్‌లో శుక్రవారం యూసీడీ



సెక్షన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రామూయాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, సబితా కిషోర్, జితేంద్ర నాథ్, క్యానం రాజ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మల్కాజిగిరి డీసీ రాజు, ఆల్వాల్ డీసీ నాగమణి, వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, యాదయ్య, ఏసీపీ గజనంద్, ఎస్ఈ అనిల్ రాజ్, డీఈ మహేష్, లౌక్య, పీఓ మల్లికార్జున్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్ : పట్టణ ప్రగతితో జవహర్ నగర్ ప్రగతి మెరుపులు మెరుస్తుందనీ, సీఎం కేసీఆర్ భారీగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడంలో పట్టణాలు సరికొత్తగా రూపుదిద్దుకున్నాయని మేయర్ మేకల కావ్య అన్నారు. శుక్రవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని



మేయర్ కావ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ కమిషనర్ రామలింగం, ఆర్వో ప్రభాకర్ యాదవ్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ : ప్రజల సహకారంతోనే పట్టణ ప్రగతి సాధ్యమని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం పురపాలక సంఘం పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణిరెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, కార్యాలయ మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, కౌన్సిలర్లు సరితా చింతల, నగేశ్‌గౌడ్, కళావతి, లక్ష్మి, లావణ్య, గూడూరు సబిత, కొమిరెల్లి అనిత, కొట్టె దివ్య తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ : మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని భవాని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ కౌన్సిలర్లకు సన్మానం చేసి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పేగులు మెలితిరిగి అతుక్కుపోయిన రోగి

- కడుపులో టీబీతో అతుక్కుపోయిన పేగులు
- అదే సమయంలో అపెండిసైటిస్
- మూడు సమస్యలకు ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో సంక్లిష్ట శస్త్రచికిత్స
- పూర్తిగా కోలుకుని.. డిశ్చార్జి అయిన యువకుడు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కడుపు నొప్పి, వాంతులు అవుతున్నాయని వచ్చిన యువకుడికి కడుపు లోపల అసాధారణ సమస్యలు కనిపించాయి. పేగులు ఉండాల్సిన చోట ఉండకపోవడం, కడుపులో టీబీ కారణంగా అవి అతుక్కుపోవడంతో పాటు, అపెండిసైటిస్ సమస్య కూడా ఉంది. ఇంత సంక్లిష్టమైన మూడు రకాల సమస్యలు ఒకే వ్యక్తికి ఉండటం అత్యంత అరుదు. ఈ సమస్యలు ఉన్న యువకుడికి నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ పవన్ కుమార్ విజయవంతంగా శస్త్రచికిత్స చేసి నయం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ప్రాంతానికి చెందిన 28 ఏండ్ల యువకుడికి కొన్నాళ్ల క్రితం తీవ్రంగా కడుపు నొప్పి వచ్చి, వాంతులు అయ్యాయి. దాంతో స్థానికంగా ఉన్న వైద్యుడి వద్దకు వెళ్తే ముందుగా స్కానింగ్ చేశారు. అపెండిసైటిస్ సమస్య ఉన్నట్లు తెలిసినా, మరింత స్పష్టత కోసం సీటీస్కాన్ కూడా చేశారు. పేగులు ఉండాల్సిన చోట కాకుండా వేరేచోట ఉన్నాయని అందులో తెలిసింది. అపెండిసైటిస్ ఉండటంతో అపెండిక్స్‌ను తొలగించేందుకు లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స చేయాలనుకున్నారు. కానీ కెమెరాలో ఏమీ కనపడకపోవడంతో పొట్ట కోశారు. కానీ లోపల అంతా గందరగోళంగా ఉండటంతో మళ్లీ కుట్లు వేసేసి, హైదరాబాద్ వెళ్లాల్సిందిగా సూచించారు. అక్కడి నుంచి ఆ యువకుడు నేరుగా హైదరాబాద్‌లో ఎస్ఎల్‌జీ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ పరీక్షించినప్పుడు పేగులు ఉండాల్సిన చోట కాకుండా వేరేచోట ఉన్నాయి. సాధారణంగా ఇలాంటి సమస్య చిన్న పిల్లల్లో కనపడుతుంది. పుట్టుకతోనే ఇలా అవ్వడం వల్ల వాళ్లు ఏం తాగినా, తిన్నా వెంటనే వాంతులు అయిపోతాయి. పేగులు మెలితిరిగిపోవడం వల్ల వాటికి రక్తసరఫరా చేసే రక్తనాళాలు కూడా మెలితిరుగుతాయి. అప్పుడు రక్తసరఫరా నిలిచిపోతుంది. కొన్నాళ్లు అలాగే ఉంటే ఇక పేగులు చనిపోతాయి. కొద్దిమందిలో మాత్రమే ఈ సమస్య పెద్ద వయసులో బయటపడుతుంది. పేగులు బ్లాక్ అయ్యేంతగా మెలితిరగకుండా.. కొద్దిగా మాత్రమే మెలికపడి, ఉండాల్సిన చోట ఉండకపోతే అప్పుడు కాస్త పెద్దవయసు వచ్చే వరకు సమస్య తీవ్రంగా ఉండదు. 20-30 ఏండ్ల వయసులో ఇలా బయటపడుతుంది. వీళ్లకి పేగులు చనిపోవు. కానీ సమస్య ఉండటం వల్ల మలవిసర్జన సక్రమంగా ఉండకపోవడం, వాంతులు కావడం లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ కేసులో అపెండిక్స్ ఉండాల్సిన చోట కాకుండా పక్కటెముకల కింద ఉంది. ఎడమవైపు ఉండాల్సిన చిన్నపేగు కుడివైపు ఉంది. పైపెచ్చు, కడుపు భాగానికి టీబీ రావడం వల్ల పేగులు, ఇతర భాగాలు అన్నీ అతుక్కుపోయి ఉన్నాయి. దాంతో పెద్దపేగులు, చిన్నపేగులు, గాల్ బ్లాడర్, కాలేయం.. ఏవీ కనిపించట్లేదు. వీటన్నింటినీ విడదీసి, ఎక్కడ ఉండాల్సిన వాటిని అక్కడ పెడుతూ, అదే సమయంలో అపెండిసైటిస్ ఆపరేషన్ కూడా చేయాలి. ఇదంతా చేయడానికి దాదాపు 6 గంటలకు పైగా సమయం పట్టింది. ఇందులో మత్తువైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సుమన్, ఎస్ఎల్‌జీ టీంలో డాక్టర్ శ్రీనివాస్ తదితరులు తమ విశేష సహకారం అందించారు. శస్త్రచికిత్స జరిగిన తర్వాత 10 రోజుల్లోపు ఏవైనా సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో ఆస్పత్రిలోనే ఉంచి జాగ్రత్తగా పరిశీలించాం. ఎలాంటి సమస్యలు లేకపోవడంతో డిశ్చార్జి చేశాం. నెల పాటు వాళ్లు గమనించుకుంటూ ఉండాలి. పేగులను స్థానం మార్చడంతో ఒక్కోసారి కదలికలు ఉండకపోవడం వల్ల మలవిసర్జనకు సమస్య కావడం, అలాంటప్పుడు వాంతులు అవ్వడం లాంటి సమస్యలు ఉండొచ్చు. అలాంటప్పుడు ద్రవాహారం మాత్రమే తీసుకోవాలి. ఒక రోజు తర్వాత మళ్లీ మామూలుగా తీసుకోవచ్చు" అని డాక్టర్ పవన్ కుమార్ వివరించారు.

నిధుల కోసం వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా డివిజన్‌లోని అమ్మవారి దేవాలయాలకు ఆర్థిక సహాయం కోసం వినతి పత్రం అందజేశారు. హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్ దేవాదాయ శాఖ ఈఓ భాగ్యలక్ష్మిని కలిసి ఆర్థిక సాయం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మా ట్లా డుతూ. ఆలయాల కమిటీ, కమిటీ సభ్యులు ప్రభుత్వం చెప్పిన విధంగా ఆర్థిక సాయం కోసం ఆలయ ఫోటో, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు వారి ఫోన్ నెంబర్లు ఇచ్చి ఆర్థిక సాయం పొందగలరని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్,హరిబాబు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ఆర్తులకు చేయూత

గ్రేటర్ హైదరబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ వారికి వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను తార్నాక డివిజన్ కు చెందిన లబ్దిదారులు ఆస్మ మనన్, జహీరా ఉన్నీసాలకు బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్య క్షుడు మోతెశోభన్‌రెడ్డితో కలిసి అందజేశారు.

అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-ధూల్‌పేట్

అన్ని వర్గాల భాగస్వామ్యం తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీజే స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ అన్నారు. పాతబస్తీ నూరాన్ బజార్‌లో ఏర్పాటు చేసిన ఎంపీజే తెలంగాణ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడా రు. ముస్లిం మైనారిటీలను విస్మరి ంచి, వారికి దక్కాల్సిన హక్కులను హరిస్తే అభివృద్ధి పడకేస్తుందన్నారు.ముస్లిం మైనారిటీల ఉపాధి కోసం బడ్జెట్ కేటాయింపులు చేయడంలో వివక్ష చూపుతుందని ఆయన విమర్శించారు. మొక్కుబడిగా కేటాయించిన 50కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. సమావేశంలో ఎంపీజే రాష్ట్ర స్థాయి నాయకులు ఫరీసా ఖాద్రి, ఇల్యాస్, సలీమ్ హిందీ, ఖాసిప్ పాల్గొన్నారు.



మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ ఎం.పీ వి.హనుమంతరావు పుట్టిన రోజు సంద ర్భంగా యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్ ఆయన నివా సంలో కలసి శాలువాతో ఘనంగా సన్మానించి పూలగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్.లక్ష్మణ్ యాదవ్, అదం సంతోష్ కుమార్,పాలగుల శ్రీనివాస్, అఫ్సర్ యూసుఫ్, ఎస్.శ్రీకాంత్ గౌడ్, టి.రవికుమార్, యువ నాయకులు అదం సృజాన్, నవీన్ కుమాం పాల్గొన్నారు.

నవతెలంగాణ-ధూల్ పేట్

'రిటైల్ డెస్టినేషన్‌ను ప్రారంభించిన తనైరా'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మహోన్నతమైన టాటాగ్రూప్‌కు చెందిన ఎత్నిక్-వేర్ బ్రాండ్ తనైరా, హైదరాబాద్‌లో తన నాల్గవ స్టోర్‌ను ప్రారంభించడంతో తమ కార్యాకలాపాలను మరింత విస్తరించిందని ఆ సంస్థ రిటైల్ హెడ్ అనిర్బన్ బెనర్జీ, సౌత్ రీజినల్ బిజినెస్ హెడ్ ఆర్.శరత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు.మహోన్నతమైన గొప్ప వస్త్ర వారసత్వం, చీరల అభిమానులకు ఇష్టమైన గమ్యస్థానంగా ప్రసిద్ధి చెందిన తనైరా ఇప్పుడు నగరంలో తనైరా రాకను నగరవాసులు సాదరంగా స్వీకరించడంతో అభివృద్ధి చెందుతున్న ఫ్యాషన్ రం గంలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుందన్నారు.తనైరా తమ స్టోర్స్‌లోసౌత్‌సిల్క్స్, చందేరిస్, ఇకత్‌లు, జమ్ దానీలు, తుస్సార్‌లు మొదలైన ఐకానిక్అద్భుతాలతోపాటు పోచంపల్లి ఇకత్, ఉప్పాడ సిల్క్,కలంకారి వంటి ప్రాంతీయ సిగ్నేచర్ కలెక్షన్స్ ఉన్నాయని, ప్రత్యేకం గా వివాహ చీరల ఆకర్షణకు అంకితం చేయబడిందని, ఇందులో రాజైన కంజీవరం, బనారస్ క్లస్టర్‌లు వైవా హిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని, ఈ సున్నితమైన



సమర్పణలు భారతదేశజాతిహస్తకళల వైభవాన్ని ప్రదర్శించడమే కాకుండా ఈ శాశ్వతమైన సంపదల్లోకి కొత్త జీవితాన్నినింపేపునరుజ్జీవన డిజైన్‌లను కలిగి ఉందన్నారు.తనైరా నాల్గవ స్టోర్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక ఆఫర్స్ ను అందిస్తుందని, జూన్ 16 నుండి 20వరకు ప్రత్యేకమైన గోల్డ్ కాయిన్ ఆఫర్‌ను అందిస్తోందని,రూ.20,000విలువైన కొనుగోళ్ల చేసే కస్టమర్‌లు0.2గ్రాములతనిష్కబంగారు నాణెం అందు కుంటారు, తద్వారా వారి షాపింగ్ అనుభవానికి విలాసవంతమైన టచ్ జోడించబడుతుందని వారు పేర్కొన్నారు.

కుల నిర్మూలన చేపట్టాలి

రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తికి ప్రో.గాలి.వినోద్ కుమార్ లేఖ

నవతెలంగాణ-ఓయూ



అంటరానితనం నిర్మూలనకు బదులు కుల నిర్మూలన చేపట్టాలని తెలంగాణ ప్రధాన న్యాయ మూర్తికి ప్రొ.గాలివినోద్ కుమార్‌కు శుక్ర వారం లేఖ రాశారు. ఓయూలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.భారతదేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ ఇలా అన్ని రంగాల్లో అసమానతలకు మూల కారణం కుల వ్యవస్థ భారత ప్రజాస్వామ్య వ్యవస్థలన్ని నిర్వీర్యం చేస్తూ కులస్వామ్యం కొనసాగుతున్నదన్నారు. కులభవనాలని ఆత్మగౌరవ భవనాల పేరుతో నిర్మిస్తూ కులాన్ని మరింత స్థిరీకరిస్తున్నట్లు ఆయన అన్నారు. భారత రాజ్యాంగం అధికరణ 17ను సవరించి పార్లమెంటు చట్టం చేసి అంటరానితనం నిర్మూలనకు బదులు కుల వ్యవస్థ నిర్మూలన చేపట్టాలని కోరారు. దయతో ఇప్పటికైనా నా లేఖను ప్రజా ప్రయో జన వ్యాజ్యముగా స్వీకరించి ప్రధాన న్యాయ మూర్తి భారత రాజ్యాంగం బోధిస్తున్న సమ సమాజ నిర్మాణానికి పునాదులు వేయాల్సిందిగా సూచించారు.

'దళిత ద్రోహిగా మందకృష్ణ చరిత్రలో మిగిలిపోతారు'

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ తన వైఖరి మార్చుకోకపోతే దళిత ద్రోహిగా శాశ్వతంగా చరిత్రలో మిగిలిపోతారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వాలు మా రి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మా ల సామాజిక వర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి అవుతారని అలా జరిగితే మాదిగలకు అన్యాయం జరుగుతుందని అవగా హన లేకుండా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇలాంటి విష ప్రచారం మార్చుకోవాలని లేకపోతే చరిత్రలో శాశ్వత దళిత ద్రోహిగా మందకృష్ణ మిగిలిపోతారని ఆరోపిం చారు.దళితులు రాజకీయ అధికారం కోరుకోవాలి తప్ప విషం కక్కడం ఇకనైనా మానుకోవాలని శ్రీకృష్ణ సూచించారు.

పట్టణ ప్రగతితో మారిన పట్టణాల రూపు రేఖలు

వి.శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్ర మంతో పట్టణాల రూప రేఖలు మా రాయని స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు వి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వివిఎస్టీ ఫంక్షన్ హాల్లో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రణాళికతో కూడిన అభివృద్ధి, పాలనలో పారదర్శకత ,పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం, స్వచ్ఛత ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమం తెలంగాణలోని పట్టణాలు, మున్సిపాలిటీలను ప్రగతి పదంలో నిలిపిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషితో పట్టణాలు సరికొత్త రూపు సంతరి ంచుకొని నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొని యా డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు రేషం మల్లేష్, సీనియర్ నాయకులు నేత శ్రీనివాస్, కార్తిక్ యాదవ్, అజయ్ ,నరేందర్ గౌడ్ , సాయి యాదవ్, వంశీ, మల్లేష్ ,అతిక్ అహ్మద్, పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసిన క్రిశాంక్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్‌లో పలు రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరణ చేయాలని టీఎస్ ఎంటీసీ చైర్మన్ మన్నె క్రిశాంక్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ని కలిసిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ గత వారం కంటోన్మెంట్‌లోని పికెట్ లక్ష్మీ నగర్ 2వ వార్డులోని ఇందిరమ్మ నగర్, రసూల్పురాలో స్థానికులు సౌకర్యాలకు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. అన్నా నగర్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలనీ, బస్ సర్వీస్ బస్టాప్ పునరుద్ధరణ చేయాలని కోరారు. అన్నా నగర్‌లోని మార్కండేయ ఆలయం వద్ద బస్ నెం. 26, లక్ష్మీనగర్, పికెట్ వద్ద బస్సు నెం91 సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సానుకూలంగా స్పందించి త్వరలో సేవలను పునరుద్ధరిస్తామని హామీనిచ్చారు.

తాజ్ కృష్ణలో సూత్ర ఎగ్జిబిషన్ ప్రారంభం



నవతెలంగాణ-బంజారాహిల్స్

శుక్రవారం బంజారా హిల్స్‌లోని తాజ్ కృష్ణలో సూత్ర ఎగ్జిబిషన్ ప్రముఖ మాడెరి పొలిమేర ఫేమస్ కామాక్షి భాస్కర్ల, సుధా జైన్లతో కలిసి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ సూత్ర నూతన వస్త్రాలయానికి నిలయం అన్ని రకాల ఫ్యాషన్ డిజైనర్ దుస్తుల్లో దేశీ చేనేత కళాకారుల వస్తువులు దేశంలోని 80 రకాల వివిధ రకాల బ్రాండ్స్ 60 స్టాళ్లలో అందుబాటులో ఉన్నాయని ఈ ఎగ్జిబిషన్ ఆది వారం వరకు కొనసాగుతుందని ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఉంటుందని తెలిపారు. చేనేతల కొరకు సూత్ర అనేక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పానీపూరా క్లస్టర్‌ను సందర్శించిన మంత్రి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

పానీపూరా క్లస్టర్ లోని బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ మల్లీశ్వరి. డాక్టర్ అరవింద్‌ను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ కార్పొరేటర్ శంకర్ యాదవ్. యుసీడీపీఓవిద్యాసాగర్, అకౌంటెంట్ ఉదయ్ నాగశ్రీ. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఆర్‌వీ మహేందర్ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి నందకిషోర్ వ్యాస పాల్గొన్నారు.

కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్‌కు వినతి



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలయ్య యాదవ్‌తో పాటు జీహెచ్ఎంసీ చెత్త లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మానవ హక్కుల పరిరక్షణ కమిటీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు తాడూరి గగన్ కుమార్, నాయకులు రాజ్ కుమార్ నగేష్ కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి జై జవాన్ కాలనీ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్ వేసేందుకు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తవ్వకాలు జరుపుతుండగా ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో బాధితుడు సాయి కుడి చెయ్యి పూర్తిగా నుజ్జు నుజ్జు కావడంతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని వివరించారు. ప్రస్తుతం నిమ్స్ ఆస్పత్రిలో గురువారం ఆపరేషన్ ద్వారా సాయి కుడి చెయ్యి తొలగించారని వివరించారు. ఈ ప్రమాదానికి కారణమైన స్పీడ్ బ్రేకర్ పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా తవ్వకాలు జరిపించిన తిరుమలయ్య పై, జీహెచ్ఎంసీ చెత్త సేకరణ లారీలు ఈ రూట్ లో అనుమతి లేని సందర్భంలో ఇటువైపు రావడంతో ఆక్సిడెంట్ కు కారణంగా భావిస్తూ వీరిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

నష్ట పరిహారం అందజేత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక ప్రాం తంలోని ఎస్‌వీఈ రాక్ టూల్ ప్రయివేటు లిమిడెట్ కంపెనీలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న ఆకుతోట నారాయణ మామిడి ఆకు లు కోస్తూ ప్రమాదవశాత్తు మార్చి 23వ తేదీన కింద పడి ప్రమాదానికి గురయ్యాడు. జీనియ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. చికిత్స నిమిత్తం రూ.5 లక్షలా 65 వేలు చెల్లించారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో యాజమాన్యంతో మాట్లాడి చనిపోయిన నారాయణ కుటుంబానికి అదనంగా రూ.2 లక్షల నష్టపరిహారం ఇప్పించారు.

వివాహేతర సంబంధం...
రెడ్ హ్యాండెడ్ పట్టుకున్న భార్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

పరాయి మహిళలతో వివాహేతర సంబంధం పెట్టుకున్న భర్త భార్య, అతని కుటుంబ సభ్యులు పట్టుకుని భర్తకు దేహశుద్ధి చేసిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ కౌకూర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆముల నాగశ్రీ, భర్త సుదర్శన్ ఇద్దరు పిల్లలతో కలసి వెంకుసా ఏస్టేట్స్ కౌకూర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. గత 25 సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో పెళ్ళి చేసుకున్న దంపతులు 3సంవత్సరాల వరకు సాఫీగా సాగింది. సంసారంలో వివాహేతర సంబంధం ఆనే చిచ్చుతో భార్యభర్తల మధ్య తరచు గొడవలు చేటుచేసుకునేవి. భర్త రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పరాయి మహిళలతో వివాహేతర సంబంధం పెట్టుకుంటూ భార్య నాగశ్రీని నిత్యం వేధింపులకు గురిచేస్తు, ఆసభ్య పదజాలంతో దూషించేవాడు. తనను, పిల్లల్ని పట్టించుకునేవాడు. మహిళను ఇంట్లోకి తెచ్చుకుని వివాహేతర సంబంధం సాగిస్తున్న సుదర్శను భార్య నాగశ్రీ పక్కా సమాచారంతో పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు సమా చారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని పోలీసులను కోరింది. ఈ మేరకు భార్య నాగశ్రీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్నపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దేశంలో ఓ కొత్త ఒరవడి తీసుకొచ్చాం

- క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వార్డు వ్యవస్థ

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో ఓ కొత్త ఒరవడిని తీసుకొచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా వార్డు వ్యవస్థను అందుబా టులోకి తెచ్చామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాద వ్ అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాల యంలో వార్డు కార్యాలయం పనితీరుపై నిర్వహించిన సమావేశంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రభాకర్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపా ల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగర వ్యాప్తంగా విస్తృతంగా మౌలిక సదుపాయాలను పౌరులకు అందిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అన్ని శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు పది మంది అధికారుల బృందంతో వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజా సమస్యలపై అధికారులు కో-ఆర్డినేషన్‌తో పని చేసి సమస్యల సత్వర పరి ష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఇప్పటికే జీహెచ ఎంసీలో 6 జోనల్ కార్యాలయాలు, 30 సర్కిల్ కార్యాల యాలుండగా అదనంగా 150 వార్డు కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 150లో 132 వార్డు కార్యాలయాలను ప్రారంభించామని, మిగితా కా ర్యాలయాలను మూడు నాలుగు రోజుల్లో ప్రారంభి స్తామని తెలిపారు. నగరంలో వాణిజ్య పరంగా అభి వృ ద్ధి చెందిందని అందుకు తగ్గట్టు మౌలిక సదుపా యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యూ.బీ.డీ ద్వారా గ్రీన్ కవర్ పెంచడానికి వార్డు వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, జల మం డలి, శానిటేషన్, ఎంటమాలజీ, విద్యుత్ ఇకపై సమిష్టిగా పనిచేయనున్నాయని తెలిపారు. వార్డు కార్యాలయం పనితీరుపై నగర వాసులకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముందని, అందుకు మీడియా సహకరించాలని కోరారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ముందు చూపుతో దేశంలో ఎక్కడా లేని విధంగా మూడంచెల వ్యవస్థను అయిన జోన్, సర్కిల్, వార్డు వ్యవస్థను అమలు చేస్తున్నారని తెలిపారు. వార్డు వ్యవస్థ పని తీరుపై ఆరు నెలల తర్వాత రివ్యూ చేస్తామన్నారు. జీహెచ్ఎంసీలో వేల కోట్ల రూపాయలతో ఎస్. ఆర్.డీ.పీ., ఎస్.ఎన్.డీ.పీ ద్వారా మౌలిక సదుపా యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ ద్వారా శానిటేషన్, వెటర్నరీ, ఎంటమాలజి, హెల్త్, విద్యుత్, లేక్స్, హౌసింగ్, టౌన్ ప్లానింగ్, యూ.సీ.డీ. స్పోర్ట్స్, డీ.ఆర్.ఎఫ్, డీ.ఆర్.ఎఫ్, యూ.బీ.డీ, ప్రాపర్టీ టాక్స్, ఫైనాన్స్ వంటి పలు అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్నామని వారు తెలిపారు.

వార్డు కార్యాలయాల పాలనా వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జేజే నగర్ కమ్యూనిటీ హాల్‌లో నేరేడ్‌మెట్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించాగరు. ఈ కార్యాలయంలో కార్పొరేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు పాలన వ్యవస్థలో భాగంగా మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘ నాయకులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, నాయకులు సముద్రాల కృష్ణమూర్తి, జిల్లాపల్లి యాదగిరి, సందీప్ యాదవ్, ఫోర్ మెన్ వెంకన్న, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుధాకర్ రావు, మున్సిపల్ అధికారులు స్వరూప, యోగేశ్వర్, నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీశైలం, రోహిత్, మణికంఠ, సంధ్య రాజు, రవికుమార్,రవీందర్ అధికారులు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్ నగర్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్యజోతి, బీఆర్ఎస్ నాయకులు మేకల రామూయాదవ్ పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో..

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీలో వార్డు కార్యాలయాన్ని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, డీసీ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజనంద్, డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, బ్రమ్మయ్య, కాలనీవాసులు రాము, సోమయాజులు, మధు, రమణ, నర్సింగ్ రావు, ఆశిష్, ఆదిత్య, ప్రియాంక, సునీత, కృష్ణవేణి, రమణి, శోభ రాణి, పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల పరిశీలన



నవతెలంగాణ-నాచారం

ప్రజల వద్దకే పాలన అందించాలనే లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాదులోని వార్డు కార్యాలయాల పాలనా వ్యవస్థను నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం భవానీనగర్‌లోని నాచారం డివిజన్ వార్డు కార్యాలయాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ఎన్.శంకర్, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ లింగారావు, జలమండలి జీఎం సంతోష్, ఎల్బీనగర్ జోన్ సీపీ ప్రసాద్ రావు, ఏసీపీ శ్రీధర్ ప్రసాద్, పీఓ శ్రీనివాస్, సీఈవో స్వామి, నాచారం వార్డు కార్యాలయం ఏవో సదానంద్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యం రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వార్డు కార్యాలయాన్ని ప్రారంభించి ఆన్‌లైన్‌లో దరఖాస్తును ఎమ్మెల్యే కార్పొరేటర్ పరిశీలించారు.

నవతెలంగాణ-బేగంపేట్

సనత్ నగర్ డివిజన్ 100వ వార్డు కార్యాలయాన్ని కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నుంచి సూపర్ ఇంటెండెంట్ కైలాస్ చందు, శ్రీ వాస్తవ్ ఏఈ సాయి సందీప్, వార్డు సిబ్బంది డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీలు పుట్టాల శేఖర్, ఫాసిల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సరఫ్ సంతోష్,



మీర్జా ఖలీల్ బేగ్, సురేష్ గౌడ్, మాణిక్ రావు, పటేల్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సమస్యల సత్వర పరిష్కారానికే జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో వార్డు కార్యాలయాలను అందు బాటులోకి తెచ్చినట్టు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్



నగర్ వార్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు, ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, డీఈ మహేష్, ఏసీపీ గజనంద్, ఏఈ మధురిమ, అమీనుద్దిన్, పిట్ల శ్రీనివాస్, జీఎన్ వి.సతీష్ కుమార్, గుండా నిరంజన్, భాగ్యనంద్ రావు, ఆదినారాయణ, సంతోష్ నాయుడు, బుద్ధి నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని మచ్చబొల్లారంలో జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని శుక్రవారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అధికారులతో కలిసి ప్రారంభించారు.

నిజాంపేట్‌లో ఘనంగా 'తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం'

నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 'తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవ' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రగతి నగర్ పుచ్చలపల్లి సుందరయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి , కమిషనర్ రామకృష్ణ రావుతో కలిసి నిజాంపేట్ నగర్ పాలక సంస్థ చేపట్టిన అనేక



అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. కొత్తగా ఏర్పాటైన మున్సిపల్ కార్పొరేషన్ అనేక రంగాల్లో అభివృద్ధి సాధించ డం, జాతీయ స్థాయిలో సైతం అవార్డును దక్కించుకోవడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నిజాంపేట్ ను మోడల్ కా ర్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికార సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై పరిపాలన

- **కార్పొరేటర్ రావుల శేషగిరి రావు**

నవతెలంగాణ జగద్గిరిగుట్ట

అన్ని వర్గాల ప్రజలతో మమేకమై సుపరిపాలన అందించడమే ధ్యేయంగా



బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, రావుల శేషగిరిరావు అన్నారు. శుక్రవారం కుత్బుల్లా పూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిమహాదేవపురం ప్రాంతంలో జోనల్ కమిషనర్ వి.మమతతో కలిసి వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగిపోయేవారని ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన అన్న విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్‌లు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ ప్రశాంతి, ఎస్.ఇ చెన్నా రెడ్డి, డి.ఈ రూప, ఏ.ఎం.సీ శ్రీనివాసరావు, జలమండలి అధికారి శ్రీధర్ రెడ్డి, డిఓపి స్వామి, పాల్గొన్నారు. అనంతరం వార్డు కార్యాలయ ఆవరణలో డిసీతో కలిసి మొక్కలు నాటారు.

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి గ్రంథాలయం వరకు ఎంపీటీసీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎంసీపల్లి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి భూమి



పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి విశ్వేశ,,నరసింహులు యాదవ్, వార్డు మెంబర్ వెంకటేష్ యాదవ్, బిల్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి రాములు, సంజీవరెడ్డి, బొమ్మలపల్లి మల్లేష్, ఐలయ్య, శేఖర్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ చందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్తీలోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం పరిధిలోని కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శుక్రవారం శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాద పూర్వక ంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూరారం డివిజన్ వార్డ్ కార్యాలయం ప్రారంభం

- **కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ**

నవతెలంగాణ- కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం 129 డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్‌లో వార్డ్ నూతన కార్యా లయాన్ని ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పాల్గొని ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో స్థనిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ జీహెచ్ఎంసీ అన్ని విభాగాలకు చెందిన అధికారులు, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వార్డు కార్యాలయాలు

- **ఎమ్మెల్యే అరికే పూడి గాంధీ**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

హైదరాబాద్ నగరంలో పరిపాల నను మరింతగా పౌరులకు చేరువ చేయాలన్న లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారానికై, రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమం నిర్వహిం చారు. అలాగే ఆల్విన్ కాలనీ డివిజన్



పరిధిలోని శంశిగుడాలో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డ్ కార్యాలయాన్ని ఏఎంఓహెచ్ మమత, యువనేత దొడ్ల రామకష్ణ గౌడ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డ్ కార్యాలయా లు ప్రజా సమస్యలు పరిష్కరిం చడానికి ఒక చక్కటి వేదిక అని, ప్రజల చెంతకు పాలన అని తెలియజేశారు. ఈ చక్కటి సదావకాశాన్ని ప్రతీ ఒక్కరు, కాలనీ వాసులు, కాల నీ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు తప్పకుండా సద్వి ని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పజాప్రతి నిధు లు, అధికారు లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, రెసిడెం ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, కాల నీవాసులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెం.1గా నిలిచింది

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివా సరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్ర మం సందర్భంగా కేపీహెచ్‌బీ డివిజన్ రమ్య గ్రౌండ్ నందు వార్డు కార్యాలయంలో నూతన విభాగాలను కార్పొరేట ర్ మందాడి శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు.. ఈ సందర్భంగా



అధికారులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా దశాబ్ది వేడుకలు జరుపుతున్నా రన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రపంచానికి తెలియచేసే ఈ బృహత్తర కార్యక్రమం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమ ంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజేష్, పాతూరి గోపి, సురేష్ రెడ్డి, నారాయణరాజు, కట్టా నర్సింగరావు, హనుమంతరావు ,హరిబాబు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో తెలంగాణ

- **తుంకుంట మున్సిపాలిటీ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు**
- **ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవం**

నవతెలంగాణ-శామీర్ పేట

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వ ములో తెలంగాణ అభివృద్ధి పథములో దూసుకుపోతున్నదని తుంకుంట మున్సి పాలిటీ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవత రణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ చైర్మెన్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా జాతీయ జెండాను ఆవిష్క రించి,



తూంకుంట మున్సిపల్ పరిధిలో జాతీయ జెండాలు పట్టుకుని ర్యాలీ నిర్వహిం చారు. మున్సిపల్ కేంద్రంలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి గార్డెన్స్‌లో ప్రత్యేక సమావే శం ఏర్పాటు చేశారు. అంతకుముందు మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పిలచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందికి గౌరవ చైర్మెన్ శాలువాతో సత్కరిం చి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిల్లర్లు సురేష్, డివైఈఈ సునీత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కే. గణేష్, బిల్ కలెక్టర్లు, శాని టేషన్ అండ్ -హరితహారం సూపర్ వైజర్లు, ఆర్‌పిలు, మహిళలు పాల్గొన్నారు.

పరిపాలనా సౌలభ్యం కొరకే వార్డ్ కార్యాలయాలు

- **జూపల్లి సత్యనారాయణ**

నవతెలంగాణ-కూకట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, పట్టణ ప్రగతి కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపు మేరకు ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి హైదరాబాద్ నగర ప్రజలకు పరిపాలన సౌలభ్యం మరింత చేరువ చేసే విధంగా, వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసి, శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రారంభోత్సవం చేసిన కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డెప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, వార్డు అడ్మిన్ అహ్మద్, వార్డు ఇంజనీర్ శివ ప్రకాష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాతా, కంప్యూటర్ ఆపరేటర్ జల దుర్గ, ప్రియాంక యూబిడి ఆఫీసర్, కుమార్ వాటర్ వర్క్స్ ఆఫీసర్, నరేశ్ ఎంటామొలజీ, శ్రీనివాస్ టౌన్పలనింగ్ సెక్షన్, మహేందర్ స్ట్రీట్ లైట్ సెక్షన్ , భాగ్య లక్ష్మి శానిటేషన్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లంపేటలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపే ట గ్రామంలో శుక్రవారం ఎన్ఎస్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని గ్రామస్తులు గౌరారం నిఖిల్ సత్యగౌడ్, రొయ్యపల్లి సతీష్ గౌడ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్,సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణ డు, ఎంపీటీసీ సభ్యులు కుమార్ యాదవ్ పాల్గొని ప్రారంభిం చారు. అనంతరం గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నా రు. సమాజం లోని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర "మంలో మాజీ సర్పంచ్ చిన్నలింగం,వార్డు సభ్యులు రమేష్ యాదవ్, రామకృష్ణ రాజు,నాయకులు నాగరాజు గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు నాగచారి, సాయి చరణ్ గౌడ్,దేవ గౌడ్,కర్ణగౌడ్, మధుసుదన్ రెడ్డి, హరి ప్రసాద్ గౌడ్, గౌరయ్యగారి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మిప్రసాద్ గౌడ్, ప్రశాంత్ వర్మ,సునీల్ వర్మ అనిఖిత్ పాటిల్, చరణ్ సాయిగౌడ్, అనుదీప్ రెడ్డి, మణికంత్ గౌడ్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ స్థలం పరీశీలన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (జేఎన్‌జేఎంఏసీహెచ్ఎస్) స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే కూన



శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావుతో కలిసి సందర్శించారు. తమకు కేటాయి ంచిన స్థలాన్ని బండి సంజయ్‌కి, కూన శ్రీశైలం గౌడ్‌కి చూపించిన జర్నలిస్టులు. ప్రభుత్వం ఆ స్థలాన్ని అప్పగించక పోవడంతో జరుగుతున్న అక్రమాలను చూపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు తో కలిసి జర్నలిస్టు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి , పటోళ్ల విక్రమ్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, భరత్ సింహారెడ్డి, తదితర నేతలు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

జీడిమెట్ల డివిజన్ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ తారచంద్ర రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయ ప్రారంభోత్సవంలో శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, డిప్యూటీ కమిషనర్ మంగతాయారుతో కలిసి స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తార చంద్ర రెడ్డి రిబ్బన్ కట్ చేసి వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'తుర్కయాంజల్ అభివృద్ధికి సహకరించని ఎమ్మెల్యే'



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అడ్డంకిగా మారారని చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరోపించారు. రాగన్నగూడలోని వార్డు ఆఫీసులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పట్టణ ప్రగతిలో అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని, ఆహ్వాన పత్రికలో కౌన్సిలర్ల పేర్లు చేర్చకపోవడం అవమానకరమన్నారు. తుర్కయాంజల్ అభివృద్ధికి ఇప్పటి వరకూ ఎమ్మెల్యే తన నిధుల నుంచి నయాపైసా కూడా ఇవ్వలేదన్నారు. మున్సిపాలిటీ ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌ల వలనే అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామన్నారు. ఇటీవల 8వ, 20వ వార్డుల పరిధిలో హెచ్‌ఎండీఏ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, అందులో ఎమ్మెల్యే అందించిన సహకారం ఏమీ లేదన్నారు. అప్పటి కమిషనర్ జ్యోతి సహకారంతో హెచ్‌ఎండీఏ అధికారుల చుట్టూ తిరిగి రూ.4కోట్ల పైచిలుకు నిధులు సాధించామని చెప్పారు.

మునగనూరు, తొర్రూరు, తుర్కయాంజల్, మన్నెగూడలోని ప్రభుత్వ భూములను రూ.వేల కోట్లకు హెచ్‌ఎండీఏ విక్రయించిందని, అందులో నుంచి ఒకశాతం నిధులు కూడా మున్సిపాలిటీకి రాలేదన్నారు. వివాదాస్పద స్థలంలో మున్సిపల్ నూతన భవనానికి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయ నిర్మాణానికి మంత్రి కేటీఆర్‌తో శంకుస్థాపనలు చేయించారన్నారు. ఈ స్థలాల్లో బీఆర్ఎస్‌కు చెందిన నేతల బినామీలే కబ్జాలో ఉన్నట్లు ఆరోపించారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తుర్కయాంజల్ అభివృద్ధికి సహకరించకపోవడం, పట్టణ ప్రగతిలో ప్రొటోకాల్ పాటించకపోవడం వలనే ఆ కార్యక్రమాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, నక్క శివలింగం గౌడ్, కాకుమాను సునీల్, కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలప్ప, నాయకులు వంగేటి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల అవగాహన సదస్సు



నవతెలంగాణ-ఘట్కేసర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మైసమ్మ గుట్ట ఎంజీ పెట్రోల్ బంక్ హెచ్‌పీసీఎల్ లో తూనికలు, కొలతల జిల్లా అధికారి పల్నాటి సత్యనారాయణ వినియోగదారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పెట్రోల్ పంపులలో జరిగే మోసాల నుంచి ఎలా జాగ్రత్త పడాలో వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిట్టి సాయన్న, పెట్రోల్ పంపు డీలర్లు నవజీవన్ రెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్రెడ్డి, మట్టయ్య సందీప్ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్‌లో ప్రోటోకాల్ వివాదం

నవతెలంగాణ-ఉప్పల్



రామంతపూర్ వార్డు కార్యాలయంలో ప్రోటోకాల్ వివాదంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. వార్డు కార్యాలయం ప్రారంభోత్సవంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ ముందు ముందుగా పాల్గొనడంపై స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి భర్త బండా వెంకట్రావు అభ్యంతరం తెలిపాడు. దాంతో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది దీంతో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి జోక్యం చేసుకొని ఇది ప్రభుత్వ కార్యక్రమం గొడవలు చేయడం కార్యక్రమం కాదని అన్నారు. .దీంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది అనంతరం వార్డు కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ఆమె ప్రారంభించారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సౌకర్యార్థం కోసం రాష్ట్ర ప్రభుత్వం వార్డు కార్యాలయాలతో ప్రజలకు మరింత చేరువగా పాలన అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రోటోకాల్ వివాదంపై అధికారులకు సంప్రదించగా ఉప కమిషనర్ ఫోన్‌కు స్పందించలేదు.

నీటి సంపులో పడి బాలుడు మృతి

నవతెలంగాణ-శామీర్ పేట

ప్రమాదవశాత్తు ఓ బాలుడు నీటి సంపులో పడి మృతి చెందిన ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మూఢుచింతలపల్లి మండలం ఆనంతారం గ్రామంలో ని ఇటుక కంపనిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా మూఢుచింతలపల్లి మండలం ఆనంతారం గ్రామ పరిధిలోని ఇటుకల కంపెనీలో పని చేస్తున్న మమత (స్వస్థలం బీహార్) రోజువారీగా పనిచేస్తుండగా తన కుమారుడు అరవింద్ కుమార్(9) శుక్రవారం ఆడుకుంటూ అక్కడే ఉన్న నీటి సంపులో పడి మృతిచెందాడు. పక్కనే పొలం పని చేసుకుంటున్న మహిళ చూసి మృతుడి తల్లి మమత కు సమాచారం ఇవ్వగా ఆమె శామీర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవ పరీక్ష నిమిత్తం బాలుడి మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు.

వార్డు కార్యాలయాల ఏర్పాటుతో సేవలు సులభం

- **ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి**



నవతెలంగాణ- ఉప్పల్

గ్రేటర్ హైదరాబాదులో వార్డు కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు సేవచేయడం మరింత సులభం అవుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. ఉప్పల్‌లో వార్డు కార్యాలయాన్ని శుక్రవారం కార్పొరేటర్ మంద ముళ్ల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, గడ్డం రవికుమార్, వేముల సంతోష్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, మస్కు సుధాకర్ పాల్గొన్నారు.

వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్‌లో వార్డు కార్యాలయాన్ని శుక్రవారం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ నందనవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యాలయం ద్వారా పాలన పరమైన 11 రకాల ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విగ్నేశ్వర్, వార్డు ఇంజనీర్ హేము నాయక్, వార్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీదేవి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గణేష్, భారత రాష్ట్ర సమితి డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి, నారగోని శ్రీనివాస్ యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రామ్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



భార్యా భర్తల బంధం తరతరాలకు ఆదర్శం

నవతెలంగాణ-కల్చరల్

భారతీయ సంస్కృతిలో కుల మతాలతో సంబంధం లేకుండా భార్యా భర్తల బంధం పవిత్ర మైనాదిగా భావిస్తారని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. భార్యా భర్తల అనుబంధం తరతరాలకు ఆదర్శం అని ఆయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై జీ. వీ.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణ లో సప్త పది లో తోడు నీడ జీవితం లో విజయం సాధించిన జంటలకు సత్కారం సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ నేటి కాలంలో అహం తో చిన్న చిన్న విషయాలకు కొట్లాడుకొని విడిపోతున్నారన్నారు. ఉమ్మడి కుటుంబాలు కను మరుగు కావటమే ఇందుకు కారణం అన్నారు. కళా పోషకుడు చిల్ల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించిన సభలో దక్షణ భారత రైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ సి.రామ కృష్ణ, హిప్నో పద్మ కమలాకర్,సాయి సుప్రియ, కె.కృష్ణామాచార్య తదితరులు పాల్గొన్నారు వెంకట రెడ్డి వందన సమర్పణ చేసిన సభకు రాఘవ రెడ్డి స్వాగతం పలికారు. సప్త పది జంట పురస్కారాలు అందు కున్న వారి లో రామ లింగా రెడ్డి, లక్ష్మి సునీత, చం దన, జీ.వీ.ఎన్ రాజు,సబ్బారెడ్డి,విజయ లక్ష్మి, అంజలి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, అర్చన గుత్తి,రాకేష్ గుత్తి వున్నారు.

'గిరిజనులకు గిరిజన బంధు ఇవ్వాలి'



నవతెలంగాణ- సంతోష్‌నగర్

గిరిజనులకు గిరిజన బంధు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మానాయక్, జిల్లా అధ్యక్షులు వి. రాముకుమార్‌లు డిమాండ్ చేశారు. బడంగ్‌పేట్ డివిజన్ ఫలక్నామా రవీందర్ నాయక్ బస్తీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర గిరిజన సంఘం, హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మానాయక్, జిల్లా అధ్యక్షులు వి. రామ్కుమార్‌లు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత మూడు నెలల కిందట గిరిజనులకు గిరిజన బంధు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని గిరిజన ఉత్సవాల సందర్భంగా ప్రకటించి..గిరిజనులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది గిరిజన తెగల వాళ్ళు హైదరాబాద్‌కు వలస వచ్చి కాలం వెళ్ళదీస్తున్నారని చెప్పారు. అనేక వృత్తుల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు రూపొందిస్తున్నప్పటికీ గిరిజనుల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా పది మందికి ఒక కోటి రూపాయల చొప్పున ఆర్థికంగా గిరిజన బంధు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎం. బాలు నాయక్, లచ్చి రామ్ నాయక్, జాను నాయక్, ఎ. కృష్ణ, ఎస్. కిషన్, ఎం. రాజేష్ నాయక్, భరత్ నాయక్, మహేష్ నాయక్, భరత్, చిన్ను కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కూలిచెల్లించాలి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని ప్రజాసంఘాల పోరాట వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం పిగ్లీపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు ఏప్రిల్ ఒకటవ తేదీ కూలీ డబ్బులు రావడం లేదని, గతంలో వారానికి ఒకసారి బిల్లులు ఇచ్చేదని, రెండు నెలలు కావస్తున్నా ఇవ్వకపోవడంలో అధికారుల నిర్లక్ష్యం దాపురించిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ,దానిని ఎత్తివేయడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించారు. కూలీలకు మౌలిక వసతులు కల్పించకుండా రావాల్సిన గడ్డపార మొన, మంచినీళ్లు, మీటింగ్ కు సరిపడా వసతులు, ఎండాకాలంలో అదనంగా రావలసిన డబ్బులు ఇవ్వడంలో జాపకం జరుగుతుందని ఆందోళన చేశారు. అలాగే మెడికల్ కిట్లు రావడం లేదని ఎండ తీవ్రత అధికంగా ఉన్నా వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి,నర్సింహ, సీఐటీయూ జిల్లా నాయకులు వీరన్న, వెంకన్న, కూలీలు లావణ్య, భాగ్యమ్మ పద్మ, మంగ తదితరులున్నారు.

శ్రీకృష్ణ దేవాలయంలో చండీయాగం

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ సీవైఆర్ కాలనీలోని శ్రీకృష్ణ దేవాలయంలో శుక్రవారం కాలనీ అధ్యక్షులు దగ్గుల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తి కల్గి ఉండాలన్నారు. ప్రతి నెల ఏకాదశి ముందు రోజు యాగం నిర్వహించడం జరుగుతుందన్నారు. తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కృష్ణమూర్తి, నాయకులు కృష్ణారెడ్డి, దంతేశ్వరి, వెంకటేశ్వర్లు గౌడ్, రంగా మోహన్, జగాల్ రెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు...

ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న వివిధ వార్డులో ఉన్న కాలనీల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు,తాగునీటి సరఫరా తదితర పనులకు చేవళ్ల పార్లమెంట్ సభ్యులు జీ.రంజిత్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద బడుగు బలహీనవర్గాలకు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు.ముఖ్యంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మం జూరు చేయటం జరిగిందన్నారు. మున్సిపల్ లో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో ప్రజలకు మౌలిక సదుపా యాల లేక అనేక ఇబ్బందులకు గురవు తుండే వారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది,వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, మున్సిపల్ కమిషనర్ వసంత, డిఈఈ వెంకన్న,కౌన్సిలర్లు శంషోద్దీన్, పమీద అఫ్జల్,పుష్పమ్మ కొండల్ యాదవ్, లక్ష్మినారాయణ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎక్బాల్ ఖలీఫా,కో ఆప్షన్ సభ్యులు నూరెడ్డి కృష్ణారెడ్డి, దస్త గిర్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు కార్యక ర్తలు అభిమానులు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



వనస్థలిపురంలో భారీ అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

వనస్థలిపురంలోని విడేమ్స్ ఫర్నిచర్ అండ్ సిల్క్స్ షో రూమ్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు మూడు ఫైర్ ఇంజన్స్ తో



మంటలు ఆర్పడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. షోరూం మూసివేసి వెళ్ళిన తర్వాత అగ్ని ప్రమాదం జరిగిందని తెలిసింది. ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ అని ప్రాథమిక సమాచారం.



మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం పరిపాలన భవనాన్ని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజు, ఏఈ స్రవంతి, అశ్విని, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి ,వివిధ విభాగాల అధికారులు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతితో మున్సిపాల్టీ రూపు రేఖలు మారాయి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఎస్వీఆర్ శ్రీరాస్తూ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన పట్టణ ప్రగతి వేడుకలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజాప్రతి నిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో తుర్కయాంజల్ మున్సిపాలిటీ రూపురేఖలు మారాయని అన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టారని, తెలంగాణ పట్టణ ప్రగతి దేశానికే ఆదర్శమని. దేశంలో ఏ రాష్టాలలో లేని విధంగా ప్రతీ పట్టణంలో స్మశానవాటిక, ప్రకృతి వనాలు పార్కులు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, అండర్ డ్రయినేజ్ పనులు, విద్యుత్ వీధిలైట్లు, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్ల నల్ల కలెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. నేడు తెలంగాణ పట్టణ ప్రగతి మౌలిక వసతులతో, పరిశుభ్రతతో, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణాలతో దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు తక్షణమే రూ.6 కోట్లు రూపాయలు ఎమ్మెల్యే మంజూరు చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉత్తమ సేవా పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటాచారి, రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయం అధ్యక్షుడు సత్తు వెంకటరమణ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల్ ఎంఆర్ఓ అనిత రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ సాబేర్ ఆలీ, ఎండి షఫీ ఉల్లా,కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు రామావత్ కళ్యాణ్ నాయక్, కడారి శ్రీలత అనిల్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా, సిద్ధల జ్యోతి జంగయ్య , పుల్ల గుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, భాగ్యమ్మ ధనరాజ్, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి,అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఔషధ కంపెనీ పేరుతో కుచ్చుటోపీ

- వ్యాపారం పేరుతో బాధితుని నుంచి రూ.87లక్షలు స్వాహా



నవతెలంగాణ-సిటీబ్యూరో

తమకు ఔషధ కంపెనీ ఉందని, దానికి రా మెటీరియల్ పంపిస్తే చాలు రూ. లక్షల్లో డబ్బులు సంపాదించవచ్చని నమ్మించిన బాధితుని నుంచి రూ.87లక్షలు దండుకున్నారు. సైబర్ నేరగాళ్లు. బాధితుని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు ఐదుగురిలోని నలుగురు సైబర్‌క్రైమ్ నేరస్తులను అరెస్టు చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కేవీఎం ప్రసాద్‌తో కలిసి డీసీపీ స్నేహ మెర్రా తెలిపిన వివరాల ప్రకారం.. నైజీరియాకు చెందిన క్రిస్టోఫర్ ముంబాయ్‌లో నివాసముంటున్నాడు. ముంబైకు చెందిన విన్సెంట్ ఇబదువేడే, షకిల్, అరవింద్ మిశ్రా, సైపుల్లాలు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. వ్యాపారం పేరుతో అమాయకులను టార్గెట్ చేసుకుని లక్షలు దండుకుంటున్నారు. ఈ క్రమంలో నగరానికి చెందిన ఓ బాధితునికి ఫోన్ చేసిన క్రిస్టోఫర్ తాను డా.ఆర్థర్ విలియమ్స్‌గా పరిచయం చేసుకున్నారు. తమకు యూఎస్ బేస్డ్ 'లెక్సో ఫార్మా' ఔషధ కంపెనీ ఉందని నమ్మించారు. అందులో మందులు తయారు చేస్తామని అందుకు కావాల్సిన ముడి సరుకులు ఇండియాలో లభిస్తాయని, వాటిని కొనుగోలు చేసి మాకు పంపిస్తే లక్షలల్లో లాభాలొస్తాయని నమ్మించారు. వారు చెప్పిన మాటలను నమ్మిన బాధితుడు చెప్పిన విధంగా మౌనిఖా శర్మా వద్ద శాంపిల్‌గా 3 ప్యాకెట్లను (రూ. 1,44,000లకు) ముడిసరుకును కొనుగోలు చేసి వారికి పంపించాడు. ఇదే తరహాలో దాదాపు 200 ప్యాకెట్లను కొనుగోలు చేసి వారికి పంపించాడు. మొత్తం రూ.87,45,000 ఖర్చుచేసినప్పటికీ డబ్బులు రాకపోవడంతో అనుమానం వచ్చిన బాధితుడు ఆరా తియ్యాగా మొసపోయినట్టు గుర్తించాడు. ఆందోళనకు గురైన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. పరారీలోవున్న క్రిస్టోఫర్ కోసం గాలిస్తున్నామని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ కే.ప్రమోద్ కుమార్, ఎస్ఐ వెంకటాద్రీ తదితరులున్నారు.



బల్కంపేట ఆలయాన్ని సందర్శించిన సీఎస్

నవతెలంగాణ-బేగంపేట

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ,మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి దాతల సహకారంతో చేయించిన బంగారు కవచాన్ని ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ప్రాణప్రతిష్ఠ చేయగా అమ్మవారిని బంగారు రుద్రాక్ష మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమం ఆలయ ఈవో అన్నపూర్ణ, ఆలయ ఫౌండర్ అండ్ ట్రస్ట్ కొత్తపల్లి సాయిబాబాగౌడ్ ఆధ్వర్యంలో జరిగింది అలాగే అమ్మవారికి ఎస్ ఎస్ జయరాజ్ ఆధ్వర్యంలో పోచంపల్లి చేనేత కళాకారులచే పోచంపల్లి పట్టుచీరను బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో నియమి నిష్ఠలతో తయారు చేసే పనిని సిఎస్ శాంతి కుమారి మంత్రి తలసాని చేతుల మీదుగా ప్రారంభించారు ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి ఆలయ పాలక మండల సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య పత్రికను నడపటానికి ధైర్యం కావాలి



- ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ

నవతెలంగాణ-కల్చరల్

సామాజిక మాధ్యమ ప్రభావం ఎక్కువ అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దిన పత్రికలు ఉనికికె ముప్పు వాటిల్లుతోందని అట్టి స్థితిలో సాహిత్య పత్రికను నడపటం సులువు కాదని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ అన్నారు. సాహిత్య పత్రిక నడిపేందుకు కేవలం తపన వుంటే సరిపోదని నష్ట కష్టాలు తట్టుకునే ధైర్యం అవసరమని ఆయన అన్నారు. అట్టి ధైర్యం పెట్టుబడి గా పొత్తూరి సుబ్బారావు సాహితీ కిరణం పత్రికను నిరాటంకంగా 14 ఏండ్ల నుంచి నడపటం విశేషమని కొనియాడారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై సాహితీ కిరణం పత్రిక14 వ వార్షికోత్సవం జరిగింది.ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని సాహితీ కిరణం పురస్కారాలు యూ.సత్యనారాయణ, చిన్న బోయిన చంద్ర కాంత్,డాక్టర్ ఏం మధు సూదన్, కె.రామరావు లకు బహుకరించారు. పింగళి కమలా కేసరి నెలకొల్పిన పురస్కారం డాక్టర్ పులిగడ్డ విజయ లక్ష్మికి,సిరి గాద శంకర్ నెలకొల్పిన పురస్కారాలు వంశీ రామరాజు కు బాల గంగాధరయ్య కు,జనాభట్ల నరసింహ ప్రసాద్ నెలకొల్పిన పురస్కారం శంకర్ కు సంగీత పురస్కారం పంకజ మల్లిక కు బహుకరించారు. సాహితీకిరణం గౌరవ సంపాదకుడు వెంకట రెడ్డి అధ్యక్షత వహించిన సభకు సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు స్వాగతం పలికారు నేటి నిజం దిన పత్రిక సంపాదకులు బైస దేవ దాసు, తదితరులు హాజరు ఐన సభను కవి పెద్దూరి వెంకట దాసు నిర్వహణ చేశారు




సరూర్ నగర్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి -ఎల్బీనగర్

మోడీ మౌనం వీడాలి

విభజన రాజకీయాలకు తక్షణమే ముగింపు పలకాలి

- హింసకు అడ్డుకట్ట వేయాలి
- అల్లర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత
- మణిపూర్ హింసాత్మక పరిస్థితులపై
- 550కు పైగా పౌర సంఘాలు, వ్యక్తుల ఖండన



న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాత్మక పరిస్థితులపై దేశవ్యాప్తంగా నలుమూలల నుంచి పౌర సమాజం స్పందించింది. ఇక్కడి పరిస్థితులపై ఆందోళనను వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పెరుగుతున్న హింసను దాదాపు 550కి పైగా పౌర సంఘాలు, ప్రముఖ వ్యక్తులు ఐక్యంగా ఖండించారు. ఈ మేరకు పౌర సంఘాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. అన్ని పక్షాలూ కాల్పుల విరమణను ప్రకటించాలని కోరాయి.

కుకీల మీద హింసపై ఆందోళన

ప్రధాని మోడీ తన మౌనాన్ని వీడాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పాయి. హింసకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశాయి. రాష్ట్రంలోని ఈ పరిస్థితులకు కేంద్ర, రాష్ట్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలే బాధ్యులని పౌర సంఘాలు పేర్కొన్నాయి.

రాష్ట్ర, భద్రతా బలగాల ద్వారా కొనసాగుతున్న విభజన రాజకీయాలకు తక్షణమే ముగింపు పలకాలని పిలుపునిచ్చాయి.

ఎలాంటి చర్చలు జరపడానికి, తీర్మానం చేయడానికి అర్థవంతమైన ప్రయత్నాలను చేయకుండానే.. బీజేపీ మెయిటీ, కుకీ, జో వర్గాల మధ్య చారిత్రక గందరగోళాన్ని తీవ్రతరం చేస్తున్నదనీ, విభజన రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించాయి. కుకీలకు వ్యతిరేకంగా సాయుధ మెయిటీ మెజారిటీ గ్రూపులైన అరంబయ్ టెంగ్గోల్, మెయిటీ లీపున్‌లు చేస్తున్న హింసపై ఆందోళనను వ్యక్తం చేశాయి.

కోర్టు పర్యవేక్షణలోని ట్రిబ్యునల్‌కు డిమాండ్

అల్లర్ల నేపథ్యంలో ప్రధాని జవాబుదారీతనంతో పాటు ప్రభుత్వం నుంచి అనేక కీలక చర్యలకు పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. నిజాలు నిగ్గు తేల్చడానికి, న్యాయాన్ని కల్పించడానికి కోర్టు పర్యవేక్షణలోని ట్రిబ్యునల్‌కు పిలుపునిచ్చాయి. వర్మన్ కమిషన్ సూచించినట్టుగా లైంగిక హింస కేసుల పరిష్కారం కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని పౌర సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఇండ్లు వదిలి పారిపోయిన వారికి సహాయక చర్యల ప్రాముఖ్యతను ఈ ప్రకటన నొక్కి చెప్పింది.

'రిటైర్డ్ జడ్జిలతో ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలి'

పునరావాసం, పరిహారం, ఇండ్లకు తిరిగి వచ్చే ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ ప్రాంతంతో సంబంధమున్న రిటైర్డ్ జడ్జీలతో ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలనీ, వీరిని సుప్రీంకోర్టు లేదా హైకోర్టు ద్వారా నియమించాలని సూచించింది.

ఈ సంయుక్త ప్రకటనను విడుదల చేసినవారిలో ఎంపీ మనోజ్ కుమార్ ఝా, రిటైర్డ్ బ్యూరోక్రాట్లు మీనా గుప్తా, పి గంగ్టే, మీరన్ బోర్వాంకర్ పలువురు సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, జర్నలిస్టులు, సినిమా కళాకారులు, రచయితలు, లాయర్లు ఉన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితుల్లో పూర్తి వైఫల్యం

మణిపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితులు పూర్తిగా వైఫల్యం చెందాయని సాక్షాత్తూ కేంద్ర మంత్రి ఆర్కే రంజన్ సింగ్ అన్నారు. హింసాత్మక అల్లర్లలో భాగంగా ఆందోళనకారులు తూర్పు ఇంఫాల్‌లోని ఆయన ఇంటికి నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. అనంతరం శుక్రవారం నాడు రంజన్ సింగ్ శాంతి భద్రతల వైఫల్యంపై వ్యాఖ్యలు చేయటం ప్రాధాన్యతను సంతరించుకున్నది. మణిపూర్‌లో బీజేపీ సర్కారు ఉండటం, సాక్షాత్తూ కేంద్ర మంత్రి స్థాయి వ్యక్తే ప్రభుత్వ వైఫల్యం ఉన్నదని చెప్పటం చర్చకు దారి తీసిందని విశ్లేషకులు అన్నారు.

గతనెల 25 తర్వాత మొదటి సారి ఆయన ఇంటిపై దాడి జగింది. ఇటీవల జరిగిన దాడి రెండోది కావటం గమనార్హం. మొదటిసారి మెయిటీ గ్రూపే భారీ సంఖ్యలో వచ్చి దాడి చేసింది. ఇటు కేంద్ర మంత్రి కూడా అదే సామాజిక వర్గానికి చెందినవాడు అయినప్పటికీ ఆయన ఇల్లు దాడికి గురి కావటం గమనార్హం. రాష్ట్రంలోని ప్రస్తుత ప్రభుత్వం శాంతిని కాపాడలేకపోయిందని ప్రస్తుతం కేరళ పర్యటనలో ఉన్న రంజన్‌సింగ్ ఆరోపించారు.

కేంద్ర మంత్రి

కేరళలో బీజేపీకి షాక్

- పార్టీని వీడిన చిత్ర దర్శకుడు అలీ అక్బర్
- ఇప్పటికే కాషాయపార్టీకి రాజీనామా చేసిన సినిమా డైరెక్టర్ రాజసేనన్

తిరువనంతపురం: సినీ గ్లామర్‌ను ఉపయోగించుకొని కేరళ రాజకీయాల్లో లబ్ది పొందాలని భావిస్తున్న బీజేపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. చిత్ర దర్శకుడు అలీ అక్బర్ అలియాస్ రామసింహన్ అబూబక్కర్(60) బీజేపీకి రాజీనామా చేశారు. గత పది రోజుల్లో కేరళలోని బీజేపీతో విభేదించటం, పార్టీని వీడటం చేసిన సినీ వ్యక్తులలో అలీ అక్బర్ మూడోవారు కావటం గమనార్హం. గతేడాదే ఇస్లాంను వీడి హిందూ మతంలోకి మారిన అలీ అక్బర్.. తన పేరును రామసింహన్ అబూబక్కర్‌గా పేరు మార్చుకున్నాడు.

ఆయన తన నిర్ణయాన్ని ఫేస్‌బుక్ పోస్టులో ప్రకటించారు. అలాగే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె సురేంద్రన్‌కు తెలుపుతూ ఏక వాక్య రాజీనామా పత్రాన్ని సైతం ఆయన పోస్టు చేశారు. " నేను ఎలాంటి రాజకీయాలకూ బానిసను కాను. ఇప్పుడు నేను అన్నింటి నుంచి విముక్తుడన య్యాను. ధర్మం కోసమే నిలబడతాను" అని రామసింహన్ వివరించారు.

బీజేపీ పార్టీ తరపున ఉన్న ముస్లిం వ్యక్తులలో అత్యంత ప్రముఖుడైన అక్బర్ 2021 అక్టోబరులో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వైదొలిగారు. అప్పటి నుంచి ఆయన పార్టీలో ఒక సాధారణ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

ఉత్తర కేరళలోని ముస్లింలలో ఆరెస్సెస్ గురించి ప్రచారం కలిపించేందుకు బీజేపీ అక్బర్‌ను వాడుకోవాలనుకున్నది. అయితే ఆయన పార్టీని వీడటంతో బీజేపీకి గట్టి దెబ్బ తగిలినట్టయిం దని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొనసాగిన ప్రముఖ మళయాల చిత్ర దర్శకులు రాజసేనన్.. గతవారమే ఆ పార్టీని వీడారు. అలాగే, గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన నటుడు భీమన్ రఘు.. తాను కూడా బీజేపీని వీడనున్నట్టు సంకేతాలు పంపారు. తాను సీఎం పినరయి విజయన్‌కు గొప్ప అభిమానిననీ, ఆయనతో సమావేశం తర్వాత తన తదుపరి నిర్ణయాన్ని ప్రకటిస్తానని రఘు గతవారమే వెల్లడించాడు.

టీఎస్‌పీఎస్‌సీ సభ్యుల నియామకాలను పున:పరిశీలించండి : హైకోర్టు తీర్పు



హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్స్ నియామకాలను సవాల్ చేసిన కేసులో హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. ఆరుగురు టీఎస్పీఎస్సీ సభ్యుల నియామకాన్ని పున: పరిశీలించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. బండి లింగారెడ్డి, కారం రవీందర్ రెడ్డి, ఆర్.సత్యనారాయణ, రమావత్ ధన్ సింగ్, సుమిత్ర ఆనంద్ తనోబా, అరవెల్లి చంద్రశేఖర్‌ల నియామకాలను తిరిగి పరిశీలన చేయాలంది. ఆరుగురి నియామకాలను రద్దు చేయాల్సిన పరిస్థితి ప్రస్తుత దశలో అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డిలతో కూడిన డివిజన్ బెంచ్ 80 పేజీల తీర్పును వెలువరించింది. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ ఎ.వినాయక్ రెడ్డి దాఖలు చేసిన పిల్‌ను అనుమతించింది.

టీఎస్పీఎస్సీ సభ్యులను నియమిస్తూ 2021 మే 19న జారీ చేసిన జీవో 108ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌పై హైకోర్టు సుదీర్ఘ వాదనలు పూర్తి చేసి గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన తీర్పును రిజర్వులో పెట్టింది. ఆరుగురు సభ్యుల నియామకాలు చట్ట నిబంధనలకు అనుగుణంగా చేయాలంది. ఈ ప్రక్రియను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఆరుగురి నియామకం ప్రభుత్వ తాజాగా చేయబోయే కసరత్తుపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. టీఎస్పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియామకాలకు ప్రభుత్వం తగిన ప్రక్రియను అమలు చేయాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని తీర్పు చెప్పింది.

ప్రజా సంబంధాలే కీలకం



- బిల్‌గేట్స్‌తో భేటీలో జిన్‌పింగ్

బీజింగ్ : మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో శుక్రవారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశమయ్యారు. ప్రపంచ దేశాల్లో పేదరిక నిర్మూలనకు, ఆరోగ్యం, అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న గేట్స్ ఫౌండేషన్ కృషిని జిన్‌పింగ్ ప్రశంసించారు.

సంబంధిత రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి, ఇతర వర్ధమాన దేశాలకు సాయం చేయడానికి బిల్‌గేట్స్, ఆయన ఫౌండేషన్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సుముఖంగా వుందని చెప్పారు. ఈ ఏడాది బీజింగ్‌లో కలిసిన మొదటి అమెరికన్ మిత్రుడు మీరేనని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ప్రజల మధ్య నెలకొనే సంబంధాల్లోనే చైనా-అమెరికా సంబంధాల పునాది వుందని తాను తరుచుగా చెబుతుంటానని అన్నారు. అమెరికన్లపై తమకెపుడూ ఆశాభావం వుంటుందన్నారు. ఇరు దేశాల ప్రజలు స్నేహ సంబంధాలను కొనసాగించాలని ఆశిస్తున్నట్టు జిన్‌పింగ్ చెప్పారు. వినూత్న అభివృద్ధిని చైనా మరింత వేగిరం చేస్తోందని గేట్స్ వ్యాఖ్యానించారు. ఇది చైనాకే కాకుండా, వర్ధమాన దేశాలకు, యావత్ ప్రపంచానికి ప్రయోజనకరమని అన్నారు. ప్రజారోగ్యం, ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి, గ్రామీణ, వ్యవసాయ రంగాల్లో, వినూత్న అభివృద్ధి, దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమాల్లో చైనాతో సహకారాన్ని తమ ఫౌండేషన్ బలపరుచుకుంటుందని తెలిపారు.

పోటీ ముసుగులో ప్రయోజనాలు దెబ్బతీయలేరు


- అమెరికాపై చైనా ఆగ్రహం

చైనా వ్యక్తం చేసే కీలకమైన ఆందోళనలను అమెరికా గౌరవించాలని, తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం లేదా పోటీ సాకుతో చైనా సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధి ప్రయోజనాలను ప్రమాదంలో పడేయడాన్ని ఆపాలని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ శుక్రవారం పేర్కొన్నారు. తైవాన్ జలసంధిలో సైనిక ఘర్షణ చెలరేగగలదని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింగర్ చేసిన హెచ్చరికపై అడిగిన ప్రశ్నకు వెన్‌బిన్‌పై విధంగా స్పందించారు. చైనా-అమెరికా మధ్య నెలకొన్న ప్రతిష్టంభన గతంలో ఎన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో వుందని కిస్సింగర్ వ్యాఖ్యానించారు. చైనా - అమెరికా సంబంధాలు ప్రపంచ దేశాలకు గొప్ప ప్రాధాన్యత గలవని వాంగ్ అన్నారు. పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం, ద్వైపాక్షిక సంబంధాల నిర్వహణలో సమాన అవకాశాలు, సమాన సహకారం వుండాలన్న సూత్రాన్ని చైనా ఎల్లప్పుడూ పాటిస్తుందని పేర్కొన్నారు. బాలిలో ఇరు దేశాల అధ్యక్షుల మధ్య కుదిరిన కీలకమైన ఏకాభిప్రాయాన్ని అమలు చేసేందుకు అమెరికా ఆచరణాత్మక చర్యలు తీసుకోగలదని వాంగ్ వెన్‌బిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్వైపాక్షిక సంబంధాలను తిరిగి సుస్థిరపరిచేలా కమ్యూనికేషన్ సంబంధాలను, సహకారాన్ని పెంపొందించేందుకు, అభిప్రాయ భేదాలను సమర్ధవంతంగా తగ్గించుకోవడానికి చైనా తన వంతు కృషి చేస్తుందన్నారు.

మరో 8 మెడికల్ కాలేజీలు

వచ్చే ఏడాదే ప్రారంభం

- ప్రతిపాదనలు ఇవ్వండి : మంత్రి టీ హరీశ్‌రావు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 25 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామనీ, వచ్చే విద్యా సంవత్సరానికి మిగిలిన 8 జిల్లాల్లో నూతన మెడికల్ కాలేజీలకు ప్రతిపాదనలు రూపొందించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి టీ హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. 9 ఏండ్లలో 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి దేశంలోనే రికార్డు సష్టించామన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శుక్రవారంనాడాయన వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హెల్త్ సెక్రెటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతా మహంతి, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి ,డిఎంఇ రమేష్ రెడ్డి, డిహెచ్ శ్రీనివాసరావు, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ , టిఎస్ఎం ఎస్ఐడిసి ఎండీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 8 జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాలలకు సంబంధించి జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారుల్ని ఆదేశించారు. స్పెషాలిటీ సేవలు జిల్లా పరిధిలోనే అందాలనే ఉద్దేశ్యంతోనే మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా వందో రోజుకు చేరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 99 పనిదినాల్లో కోటి 61 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 40.59 లక్షల మందికి దష్టిలోపం ఉన్నట్టు గుర్తించామనీ, 22.51 లక్షల మందికి రీడింగ్ గ్లాసులు, 18.08 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేసినట్టు అధికారులు వివరించారు.

జమ్ము కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్ (జమ్ము కాశ్మీర్) : జమ్ము కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య శుక్రవారం తెల్లవారుజామున జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు మరణించారు. ఉగ్రవాదుల గురించి కచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా గాలింపు చర్యలు నిర్వహిస్తున్నాయని కాశ్మీర్ జోన్ పోలీసు విభాగం తెలిపింది. ఇప్పటివరకు ఐదుగురు ఉగ్రవాదులు మరణించినట్టు ట్వీట్ చేసింది.

నితీశ్ క్యాబినెట్‌లోకి రత్నేష్ సదా

పాట్నా : బీహార్‌లో క్యాబినెట్‌లో కీలక మార్పు చోటుచేసుకుంది. ఇటీవల రాజీనామా చేసిన సంతోష్ కుమార్ సుమన్ స్థానంలో జెడి (యు) ఎమ్మెల్యే రత్నేష్ సదా శుక్రవారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. జెడి (యు)లో విలీనం కావాలనే ఒత్తిడి నేపథ్యంలో తమ పార్టీని కాపాడుకునేందుకంటూ హిందుస్తానీ అవమ్ మోర్చా (హెచ్ఎఎం)కి చెంచిన మాజీ సీఎం జితమ్‌రామ్ మాంజీ కుమారుడు సంతోష్‌కుమార్ సుమన్ మంత్రి పదవికి ఈ నెల 13న రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రత్నేష్ సదా మాట్లాడుతూ హెచ్ఎఎం అధ్యక్షుడు జితమ్ రామ్ మాంజీ, సుమన్ దళితులకు, ముసాహర్ కమ్యూనిటీకి చేసిందేమీ లేదని అన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి : బీసీ సంక్షేమ సంఘం నేత, రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య

- జూలైలో లక్షలాది మందితో పార్లమెంట్ ముట్టడి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

చట్టసభల్లో 50 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జూలైలో బీసీ సంఘం ఆధ్వర్యంలో లక్షలాది మందితో పార్లమెంట్‌ను ముట్టడించనున్నట్టు రాజ్యసభ ఎంపీ, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీల బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. శుక్రవారం నాడిక్కడ ఏపీ భవన్‌లో బీసీ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఎన్. మారేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పర్యటించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలలో భారీ బహిరంగ సభలు జరపాలని, బీసీలు పార్టీలక తీతంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని నిర్ణయం చేశారు. అలాగే ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంటగా బత్తుల హరి ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో గత 75 ఏండ్లుగా పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామా జిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలని, కానీ 70 ఏండ్లుగా బీసీలకు వాటా ఇవ్వడం లేదని విమర్శించారు. దేశంలో బీసీలకు అన్యాయం జరుగుతుంద న్నారు.వారికి రావాలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలని డిమాండ్ చేశారు. 56 శాతం జనాభా గల బీసీలకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం, పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే బీసీలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలుపుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్. మారేష్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రాతిపదికన 27 శాతం నుండి 56 శాతానికి పెంచాలని కోరారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయ మూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని, కేంద్రం లో బీసీలకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్‌మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగా లను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో రెండు లక్షల కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల్లో బీసీ కులాల లెక్కలు సేకరించాలని కోరారు. బత్తుల వెంకటరమణ మాట్లాడుతూ జూలైలో 25వేల మందితో కదిరి నియోజకవర్గంలో బీసీ గర్జన నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. సమావేశంలో భాషయ్య, వేలు, జనా ర్ధన్, రాహుల్ తది తరులు పాల్గొన్నారు.

బిజినెస్

భారత్, చైనాలకు 80 శాతం రష్యా చమురు



న్యూఢిల్లీ : రష్యా చమురు ఎగుమతుల్లో భారత్,చైనా దేశాలు 80 శాతం వాటాను పొందుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే మే నెలలో ఇది 14 శాతం పెరిగిందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఎనర్జీ (ఐఇఎ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. రష్యా నుంచి చమురు దిగుమతికి ఇరు దేశాలు పోటీపడుతున్నాయని పేర్కొంది. ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత పశ్చిమ దేశాలు రష్యా చమురు దిగుమతిపై ఆంక్షలు ప్రారంభించాయి. చౌక ధరలో చమురు విక్రయిస్తుండటంతో భారత్, చైనా దేశాలు అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నాయి. భారత్ చమురు అవసరాలు 45 శాతం మేర రష్యా నుంచి తీరుతుండటం విశేషం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముందు యూరోపియన్ దేశాలకే ఎక్కువ ఎగుమతులు జరిగేవి. ఆ సమయంలో రష్యా నుంచి ఆసియా దేశాలకు కేవలం 34 శాతం మాత్రమే ఎగుమతి అయ్యేది. తాజాగా పరిస్థితి మారిపోయింది. ఇప్పుడు రష్యా చమురు ఎగుమతుల్లో సుమారు 90 శాతం ఆసియా దేశాలకే ఎగుమతి అవుతోంది. గడిచిన నెలలో రష్యా రోజుకు సగటున 3.87 మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేసింది. ఇందులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లను భారత్ దిగుమతి చేసుకుంది. చైనా ఏకంగా 2.2 మిలియన్ బ్యారెళ్లను దిగుమతి చేసుకుంది.

ఒరాకిల్‌లో మళ్లీ ఉద్యోగులపై వేటు..!

న్యూఢిల్లీ: టెక్ దిగ్గజం ఒరాకిల్ మరోమారు ఉద్వాసనలకు పాల్పడనుందని తెలుస్తోంది. ఈసారి హెల్త్ యూనిట్‌లో ఉద్యోగులను ఇంటికి పంపించనున్నట్లు రిపోర్టులు వచ్చాయి. అదే విధంగా కొత్తగా ఆఫర్ చేసిన నూతన నియామకాలను నిలిపివేసింది. 2021 డిసెంబర్‌లో ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్స్ కంపెనీ సెర్నెర్‌ను ఒరాకిల్ కొనుగోలు చేసిన అనంతరం హెల్త్ యూనిట్‌లో ఉద్వాసనలకు పాల్పడుతోంది. రోగుల ఆరోగ్య సమాచారాన్ని నిర్వహించేందుకు అమెరికా ప్రభుత్వ కాంట్రాక్టును సెర్నెర్ దక్కించుకోగా, సెర్నెర్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడంతో పలువురు రోగులపై ప్రభావం పడటంతో ఈ ఒప్పందం నిలిచిపోయింది. దీంతో ఉద్యోగులను ఇంటికి పంపించాలని భావిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో ఒరాకిల్ సుమారు 3,000 మంది ఉద్యోగులను తొలగించింది.

లక్ష కోట్ల వ్యాపారం లక్ష్యం



- రామ్‌దేవ్ బాబా వెల్లడి

న్యూఢిల్లీ: యోగా గురువు రామ్‌దేవ్ బాబా ఆధ్యాత్మికం కంటే వ్యాపారంలో దూసుకుపోవాలని భావిస్తున్నట్లు ఉన్నారు. పతాంజలి గ్రూప్ వివిధ ఆఫర్లతో అన్ని వర్గాల వినియోగదారులకు చేరువకావడంతో వచ్చే ఐదేళ్లలో రూ.1లక్ష కోట్ల టర్నోవర్‌ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా మని రామ్‌దేవ్ బాబా అన్నారు. పతాంజలి ఫుడ్స్ (ఇంతక్రితం రుచి సోయా) వ్యాపారాన్ని రూ.45,000- రూ.50,000కు చేర్చడం ద్వారా ఈ మైలురాయిని చేరుకోవాలని నిర్దేశించుకున్నామన్నారు. దేశీయ మార్కెట్‌లోని బహుళజాతి కంపెనీలకు సవాలు విసురుతూ పతంజలి భారతదేశంలో స్వావలంబనపై దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం పతంజలి గ్రూప్ టర్నోవర్ దాదాపు రూ.45,000 కోట్ల స్థాయికి చేరుకుందన్నారు. దేశంలో 70 కోట్ల మంది ప్రజలకు చేరువయ్యామని, 100 కోట్ల మందికి చేరువ కావలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

దేశ వ్యాప్తంగా సిడ్స్ ఫార్మ్ నెయ్యి డెలివరీ

హైదరాబాద్: దేశంలోని ఐదు ప్రధాన నగరాలలో తమ నెయ్యి కలెక్షన్లను అందుబాటులోకి తెచ్చినట్లు డి2సి డెయిరీ బ్రాండ్ సిడ్స్ ఫార్మ్ వెల్లడించింది. "ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరులోని వినియోగదారులు మా నెయ్యి ఉత్పాదనను ఎక్కువగా అభిమానిస్తున్నారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా దీనిని చేరువ చేస్తున్నాము. మా వెబ్‌సైట్‌పై నూతన షాపింగ్ పేజీ ద్వారా దాదాపుగా దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్డర్ చేయవచ్చు. వినియోగదారులకు ఎన్నటికీ నిలిచి ఉండే రుచులను సృష్టించాము." అని సిడ్స్ ఫార్మ్ ఫౌండర్ కిశోర్ ఇందుకూరి పేర్కొన్నారు.

బజాజ్ ఫైనాన్స్‌తో ఏథర్ ఎనర్జీ జట్టు

న్యూఢిల్లీ: విద్యుత్ స్కూటర్ల బ్రాండ్ ఏథర్ ఎనర్జీ కొత్తగా బజాజ్ ఫిన్‌సర్వ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఇవి ద్విచక్ర వాహనాల వినియోగదారులకు సులభమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అందించేందుకు ఈ ఒప్పందం దోహదం చేయనుందని ఆ సంస్థ పేర్కొంది. "మా వినియోగదారులకు మరింత లాభదాయకమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అందించేందుకు ఏథర్ బలమైన ఆర్థిక సంస్థలతో కలిసి పనిచేస్తుండగా, దీన్ని భవిష్యత్తులోనూ కొనసాగించనుంది." అని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్ ఫోకెలా పేర్కొన్నారు.

అమెజాన్ ఇండియాపై కవితారెడ్డి ప్రభావం

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రస్తుతం బ్రాండ్ మేనేజరుగా సేవలు అందిస్తున్న కవితా రెడ్డి, 2011లో అమెజాన్ కేటలాగ్ అసోసియేట్గా చేరారు. కంపెనీతో తన ప్రయాణంలో విశేషమైన వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిని ఆమె వీక్షించారు. ఒక బ్రాండ్ మేనేజర్, కవిత తను పనిచేసే బ్రాండ్ల వ్యాపారాలను రూపొందించడంలో, వినియోగదారులు ఆవిష్కరణలు, దీర్ఘకాలిక వృద్ధి వ్యూహాలపై స్థిరమైన దృష్టితో అమెజాన్ సంస్కృతి అభివృద్ధి చెందడాన్ని ఆమె చూశారు. భారతదేశంలో కూపన్ల ప్రోగ్రామ్ను ప్రారంభించడం, స్కేలింగ్ చేయడం ఆమె అత్యంత సవాలుగా తీసుకున్న ప్రాజెక్టులో ఒకటిగా ఉంది. ఈ అనుభవం ఆమెకు అమూల్యమైన అభ్యాస అవకాశాలను, కొత్త సవాళ్లకు ఎక్స్‌పోజర్ అయ్యేందుకు అవకాశం కల్పించింది.

ఫాదర్స్ డేకు వండర్ లా ప్రత్యేక ఆఫర్ 2 + 1

నవతెలంగాణ - హైదరాబాద్



భారతదేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్, వండర్ లా హాలిడేస్ లిమిటెడ్ జూన్ 18, 2023న ఫాదర్స్ డే పురస్కరించుకుని ఒక ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. వండర్‌లా 2+1 ఆఫర్‌ను అందజేస్తుంది. తద్వారా మొత్తం కుటుంబానికి చిరస్మరణీయమైన అనుభవాన్ని అందిస్తామనే భరోసా అందిస్తుంది. ఈ సందర్భంగా వండర్ లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె.చిట్టిలప్పిల్లి మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక ఆఫర్ తండ్రులు నిస్వార్థంగా ఇచ్చే ప్రేమ, మార్గదర్శకత్వం, మద్దతును, చిరకాల జ్ఞాపకాలను గౌరవిస్తున్న వేళ, ఆ అమూల్యమైన జ్ఞాపకాలను కలిసి స్మరించుకోవడానికి సరైన అవకాశాన్ని అందిస్తుందని అన్నారు.

నీట్ యూజీలో సత్తా చాటిన ఆకాష్ బైజూస్ విద్యార్థులు

నవతెలంగాణ - హైదరాబాద్

టెస్ట్ ప్రిపరేషన్ సర్వీసెస్ జాతీయ అగ్రగామి అయిన ఆకాష్ బైజూస్ హైదరాబాద్కు చెందిన 11 మంది విద్యార్థులు 2023 నీట్ యూజీ పరీక్షలో అద్భుతమైన ఫలితాలను సాధించారు. నీట్ను ఛేదించడానికి రెండు సంవత్సరాలు తరగతి గది కార్యక్రమంలో ఈ విద్యార్థులు ఆకాష్ బైజూస్లో చేరారు. కాన్సెప్ట్ అర్థం చేసుకోవడంలో వారు చేసిన కృషి, వారి అభ్యాస షెడ్యూలు వారు ఖచ్చితంగా కట్టుబడి ఉండడం వల్ల నీట్ లోని టాప్ పర్సంటైల్ ఎలైట్ లిస్టోకి తమ ప్రవేశానికి కారణమని వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) సీఈఓ అభిషేక్ మహేశ్వరి మాట్లాడుతూ... అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థును తాము అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్లో మరిన్ని విజయాలను వారు సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) రీజనల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా మాట్లాడుతూ... అసాధారణ విజయం సాధించిన తమ విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు. అత్యుత్తమ స్కోర్ సాధించిన విద్యార్థుల ప్రతిభ, అంకిత భావం ఈ ఫలితాల్లో కనిపిస్తుం దన్నారు. భవిష్యత్లో వారు మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.